



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 05 జూలై 2025

పేజీలు 18




# ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన

**ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు వివరిస్తూ.. సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కందికుంట**

తలుపుల, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రజలకు చేసిన మంచిని వివరిస్తూ.. ప్రజల సమస్యలను అడిగి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలుసుకోవడం జరిగింది. శుక్రవారం సుపరి పాలనకు తొలి అడుగు.. ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తలుపుల మండల పరిధిలోని

మిగతా 03



# సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి..

**జాయింట్ కలెక్టర్ శివ నారాయణన్ శర్మ...**

**జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో**

**విభిన్న ప్రతిభావంతులకు ఉచిత కృత్రిమ కాళ్ళు పంపిణీ**

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్: సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవాదృక్పథాన్నిఅలవర్చుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం అనంతపురం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చెన్నైకు చెందిన ఫ్రీడమ్ ట్రస్ట్ సంస్థ అధినేత డాక్టర్ సుందర్ మరియు ట్రస్ట్ సభ్యులు సుదర్శన్ రెడ్డి, సేవేక్స్ టెక్నాలజీస్ సంస్థ అధినేత శ్రీమతి లతా జోషి, ముంబై వారి సౌజన్య సహకారాలతో అర్హులుగా గుర్తించిన 195 మందికి సుమారు రూ .25 లక్షల విలువ కలిగిన కృత్రిమ కాళ్లు మరియు చేతి కర్రలు జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది నిరుపేదలు

మిగతా 02



## నేడు డోనేకల్‌కు
# ఆర్థిక మంత్రి కేశవ్ రాక

**విడపనకల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విడపనకల్ మండలం డోనేకల్ లో శనివారం నిర్వహించినట్లు విడపనకల్ తెదేపా మండల కన్వీనర్ మారయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొంటారని వెల్లడించారు. మంత్రి కేశవ్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకుంటారని, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండాలని తెలిపారు. సుపరిపాలన లో తొలి అడుగు మూడో రోజు కార్యక్రమానికి మండల వ్యాప్తంగా తెదేపా స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు.



## పేదల నోటి ముద్ద లాగిన
# దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి

**తాను మంత్రిగా ఉన్నప్పుడే అన్న క్యాంటీన్లకు తొలి అడుగు పడింది**

**రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో అన్న క్యాంటీన్ కు భూమి పూజ**

- **మూడు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి.. 3పూటలా భోజనం అందిస్తామన్న పరిటాల సునీత**
- **మాట ఇచ్చిన ప్రకారం అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామన్న సునీత**

**రాప్తాడు మేజర్ న్యూస్**

రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు తొలి అడుగు పడింది. శుక్రవారం ఎమ్మెల్యే పరిటాల సునీత రాప్తాడులోని పాత హాస్పిటల్ సమీపంలో అన్న క్యాంటీన్ కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

02



## అల్లూరి జీవితం
# ఆదర్శనీయం

**పలువురు వక్తల వెల్లడి...**

**ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి**

**వేడుకల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ .వి. ఐఏఎస్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తదితరులు.**

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్:** కలెక్టర్‌లోని రెవెన్యూ భవన్ నందు శుక్రవారం ఉదయం జిల్లా గిరిజన సంక్షేమ, పర్యటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముందుగా గిరిజన పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రార్థన గీతం ఆలాపన జరిగింది. అనంతరం ముఖ్య అతిథులు జ్యోతి ప్ర చేసి అల్లూరి చిత్రపటానికి పుష్పాంజలి చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు అన్నది ఒక పేరు కాదని అది ఒక సమూహ శక్తి, స్వతంత్ర సంగ్రామ భేరి అని పేర్కొన్నారు. సింగనమల నియోజకవర్గం లోని బుక్కరాయసముద్రంలో రూ.4 కోట్లతో గురుకుల పాఠశాల నిర్మాణం చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే అనంతపురం మున్సిపాలిటీలో ఎస్టీలకు 7 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పలువురు గిరిజన సంఘాల ప్రతినిధులు తనను కోరారని ఈ అంశంలో వచ్చే కౌన్సిల్ సమావే శంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

మిగతా 03

# అల్లూరి జీవితం అందరికీ ఆదర్శం..

**జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్..**




**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు జీవితం అందరికి ఆదర్శమని, వారి త్యాగాలను మరువకుండా స్మరించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి మహో త్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పాటు డిఆర్వో విజయసారధి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరా జు జీవితం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. నిత్యం ధ్యానం, పూజలతో జీవనశైలి కొనసాగించిన ఆయన, స్వాతంత్ర్య సమరయోధుడిగా అవతరించారని తెలిపారు. మన్యం ప్రాంతంలోని గిరిజనుల బాధలను దగ్గరగా గమనించి, తెల్లదొరల దమన రాజకీయానికి వ్యతిరేకంగా గళమెత్తిన అల్లూరి సీతారామరాజు ప్రజల్లో చైతన్యం నింపి, వారికి ధైర్యసాహసాలను కలిగించి పోరాట మార్గాలు నేర్పించారన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం

మిగతా 02

## ‘సూర్య’ కథనంపై స్పందన
### చెత్తను తొలగించిన అధికారులు

05

## విధులలో అలసత్వం ప్రదర్శిస్తే
# కఠిన చర్యలు తప్పవు

వైద్య సిబ్బందిని హెచ్చరించిన సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం

08



## కెమికల్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తపై మాక్ డ్రిల్ నిర్వహించిన ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి..

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులో ఇటీవల పాశమైలారం సిగాచి ఫార్మా కెమికల్ ఫ్యాక్టరీ లో జరిగిన అగ్ని ప్రమాదంలో ప్రాణ, ఆస్తి నష్టాలను దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, అగ్నిమాపక శాఖమరియు పరిశ్రమల శాఖ వారి ఆధ్వర్యంలో నిన్నటి దినం అనంతపురంరూరల్ వడియంపేట లోని సప్తగిరి క్యాంఫర్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ నందు మాక్ డ్రిల్ ఫైర్ అధికారులు నిర్వహించారు ఫ్యాక్టరీలో కెమికల్ స్టోరేజ్ యార్డ్ నందు అగ్నిప్రమాదం సంభవించినప్పుడుతీసుకోవలసిన రక్షణ చర్యలలో భాగంగా ఫ్యాక్టరీ సిబ్బంది మరియు అగ్నిమాపక సిబ్బంది ఇతర డిపార్మెంట్ల సిబ్బంది పాల్గొని రక్షణ చర్యలను చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఫ్యాక్టరీ నందు అగ్నిప్రమాదం జరిగినపుడు అక్కడున్న సిబ్బందిఎలా స్పందించాలి, ఎవరెవరు ఏ కార్యక్రమాలు నిర్వహించాలి, క్షతగాత్రులను ఎలా సురక్షితప్రాంతాలకు తరలించి వారికి వైద్య సేవలు అందించాలి, అన్న విషయాలపై పూర్తిగా అవగాహన కల్పించారు.

## 6న ఉచిత దంత వైద్య శిబిరం



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని వాసవి కల్యాణ మండపంలో ఈ నెల 6వ తేదీ ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ ప్రఖ్యాత్ డెంటల్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయుష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబి రాన్ని పామిడి తో పాటు చుట్టు పక్కల గల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి..

» మొదటి పేజీ తరువాయి

వివిధ కారణాలతో విభిన్న ప్రతిభావంతులు గా ఉంటారని అలాంటి వారిని ప్రస్తుత దాతలు మానవతా విలువలతో సేవా దృక్పథంతో ఒక్కొక్క కృత్రిమ కాలు ఖరీదు రూ.12,000/- కలిగిన వాటిని ఉదారభావంగా ఉచితంగా అందజేయడం ఎంతో స్ఫూర్తిదాయకమని, సాటి మనుషుల కష్టాలను గుర్తించి వారిని తమవంతుగా ఆదుకున్నప్పుడే జీవితానికి ఒక సార్థకత లభిస్తుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఇలాంటి సేవ తత్పరత కలిగిన వారిని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు పెంపొందించుకోవలసిన అవసరం ఉందని అన్నారు. అనేక ప్రాంతాలలో ఎటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు దాతలను జాయింట్ కలెక్టర్ అభినందించారు. అనంతరం విభిన్న ప్రతిభావంతులకు ఉచిత కృత్రిమ కాళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మలోలా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన మరియు విభిన్నప్రతిభావంతుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జీవితం అందరికీ ఆదర్శం..

» మొదటి పేజీ తరువాయి

వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని తెలిపారు. ఆయన త్యాగం భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోయిందని కలెక్టర్ అన్నారు. అంతకు ముందు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి కలెక్టర్, డిఆర్వో పూలమాలలువేసి నివాళులర్పించారు.జ్యోతిప్రజ్వలనతోకార్యక్రమం ప్రారంభమైంది.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన..

### గుంతకల్లు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికైన ముక్కన్నగారి గుణశేఖర్



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికైన అయిన ముక్కన్నగారి గుణశేఖర్ కృతజ్ఞత గా శుక్రవారం ఆలూరు పట్టణం నందు గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయ రాంను, గుంతకల్లు మండలం అధ్యక్షులు గుమ్మనూరు నారాయణస్వామి ను, గుత్తి, పామిడి మండల ఇంచార్జి గుమ్మనూరు ఈశ్వర్, మరియు గుమ్మనూరు శ్రీనివాసులును ఆలూరులోని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి అధ్యక్ష పదవికి ఎన్నుకొన్నందున సహృదయం గా కృతజ్ఞతలు తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు ముక్కన్నగారి గుణశేఖర్, మోకా సుధ, ముక్కన్నగారి నారాయణ, వార్డ్ ఇంచార్జ్ పరుశురాం, ప్రభ, అశోక్, బాలరాజు, శ్రీ కృష్ణ బాబు, బొట్టు శేఖర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# పేదల నోటి ముద్ద లాగిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి

» మొదటి పేజీ తరువాయి



క్యాంటీన్ కు భూమి పూజ చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో తాను పౌరసరఫరాలశాఖ మంత్రిగా ఉన్నప్పుడే రాష్ట్రంలో అన్న క్యాంటీన్లకు తొలి అడుగు పడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అప్పట్లో ఛత్తీస్ ఘడ్, చెన్నై ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యాంటీన్లను పరిశీలించామన్నారు. ఛత్తీస్ ఘడ్ లో క్యాంటీన్ల కంటే చెన్నై ప్రాంతంలో ఏర్పాటు చేసిన అమ్మ క్యాంటీన్లు ఎంతో బాగున్నాయన్నారు. అక్కడ భోజనం రుచితో పాటు, పూర్తి పరిశుభ్రమైన వాతావరణంలో క్యాంటీన్లు ఉండేవన్నారు. తాము అందించిన రిపోర్ట్ ప్రకారం రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. అయితే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడ చంద్రబాబుకి మంచి పేరు వస్తుందోనన్న దురాలోచనతో క్యాంటీన్లను మూసివేయించారన్నారు. పేదవాడి నోటి వద్ద ముద్ద లాగిన దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు. కానీ మేము వచ్చాక అన్న క్యాంటీన్లను పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చామని.. ఇచ్చిన మాట ప్రకారం క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇందులో భాగంగా కొత్తగా రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరిన వెంటనే మంజూరు చేశారన్నారు. ఇక్కడ జాతీయ రహదారికి ఆనుకుని అందరికీ కనిపించేలా క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాప్తాడుకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు, కూలీలతో పాటు జాతీయ రహదారి మీదుగా వెళ్లే వారికి కూడా ఇది ఉపయోగపడుతుందన్నారు. ప్రతి రోజు ఒక పూటకు 3వందల మందికి పైగా, 5రూపాయలకే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం అందిస్తామన్నారు. ఎవరైనా తమ పుట్టిన రోజులు, పెళ్లి రోజులు ఇతర శుభకార్యాల సమయంలో ఇక్కడ భోజనం పెట్టిస్తే బాగుంటుందన్నారు. ఇందుకు దాతలు ముందుకు రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మూడు నెలల్లోపు అన్న క్యాంటీన్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని.. అయితే రెండు నెలల్లోపే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, తాసిల్దార్ విజయకుమారి, మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, సర్పంచ్ సాకే తిరుపాల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కిష్టయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ స్వర్ణక్క, తెదేపా సీనియర్ నాయకులు గోపాల్, గుజ్జల నారాయణస్వామి, సర్పంచ్ సీనయ్య, గోనుగుంట్ల జయప్ప, శ్రీధర్, ప్రతాప్, చిదగొండ బీరన్న తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి విఠోబస్వామి బ్రహ్మోత్సవాలు



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని రంగ సుభేదిర్కా భగవాన్దాస్ విఠోబస్వామి దేవాలయంలో విఠల రుక్మిణిదేవి సమేత విఠోబస్వాముల వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 5 నుంచి 11వ తేదీ వరకూ నిర్వహిస్తున్నట్లు దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధి కారి ఏ క్రిష్ణయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 5న మహా గణపతి పూజ, నవగ్రహ ఆహ్వానము, అభిషేకములు, ప్రధాన కలశస్థాపన లక్ష్మీ వ్రతము కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 6న ధ్వజా రోహనము, హోమములు, గరుఢ వాహన సేవ, 7న హనుమాన్ వాహన సేవ, 8న హంసవాహన సేవ, 9న ఐరావత వాహన సేవ, శ్రీవారి కల్యాణోత్సవము, 10న గోపాలకాలధయి హండి మహోత్సవము, శ్రీవారి బ్రహ్మ రథోత్సవము, 11న అశ్వ వాహన సేవ, వసంతోత్సవము వంటి కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ వేడుకల్లో భక్తులు పాల్గొని స్వామి వారికృపకుపాత్రులవ్వాలని కోరారు.



## ఘనంగా విప్లవ జ్యోతి అల్లూరి జయంతి వేడుకలు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : గిరిజనుల హక్కుల కోసం ఆంగ్లేయులను ఎదురెడ్డిన విప్లవ జ్యోతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటపటిమ, ధైర్య సాహసాలు ఎనలేని వని, విప్లవ వీరుడు అల్లూరి ప్రదర్శించిన ధైర్యం, త్యాగనిరతి, పట్టుదల వంటి సుగుణాలను భవిష్యత్తరాలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్, తెదేపా మండల కార్యదర్శి జంగిడి గోవిందు, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కొకుంట్ల రవి తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవి ప్రసాద్ తన కార్యాలయ సిబ్బందితో కలిసి అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్గిపిడుగు అల్లూరి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఆయన ఆంగ్లేయుల పట్ల ప్రదర్శించిన పోరాటపటిమను గుర్తు చేశారు. బ్రిటిష్ వారు గిరిజనులపై విధించిన వివిధ పన్నులకు వ్యతిరేకంగా పోరాడిన అల్లూరి గిరిజనుల్లో ఐక్యతను, ధైర్య సాహసాలను నూరిపోశారని తెలిపారు. అల్లూరి చూపిన ధైర్యం, త్యాగం, దేశభక్తి మనందరం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి శంకర్, సీనియర్, జూనియర్ సహాయకులు కృష్ణ నాయక్, జావేద్, పంచాయతీ కార్యదర్శులు వసికేరి మహేష్, వంశీ, ఉపాధి సిబ్బంది లక్ష్మీ, సుభాష్, సలీం, కార్యాలయ సిబ్బంది హరిబాబు, జాషువా, ఆదినారాయణ, అరుణ్, స.హ.చ ప్రతినిధి మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### గ్రామాలలో కక్షలకు కార్పన్యాలకు దిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం : ప్రజలకు విజ్ఞప్తి చేసిన ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మొహర్రం పండుగను ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామాలలో లేనిపోని కక్షలతో కార్పన్యాల తో గొడవలకు దిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన సూచిం చారు. మొహర్రం పండుగలో గొడవలకు, పాత కక్షలను దృష్టిలో ఉంచుకొని గొడవలకు దిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.. మండల ప్రజలు ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలని మండల ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# యువ వైద్యుల జీవితాలతో కూటమి సర్కార్ చెలగాటం

**యువ వైద్యుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు సిగ్గుచేటు**

**యువ వైద్యుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ బాసిద్**



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : యువ వైద్యుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు సిగ్గుచేటని శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ బాసిద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా విజయవాడలో ఏపీ మెడికల్ కౌన్సిల్ కార్యాలయంలో ఉన్న హెల్త్ యూనివర్సిటీ ఎదుట విదేశాల్లో మెడికల్ కోర్సులు పూర్తి చేసిన వందల మంది యువ వైద్యులు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కోసం ఆందోళన చేస్తున్న విషయం అందరికి తెలిసిందేనని, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువ వైద్యుల పట్ల పోలీసులు వివరించిన తీరు చాలా బాధాకరమని, ప్రజలకు సేవ చేయాలనే భావనతో వైద్య విద్యను అభ్యసించిన తర్వాత పర్మిట్ రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ కూటమి ప్రభుత్వం యువ వైద్యుల పర్మిట్ రిజిస్ట్రేషన్ లను నిలిపివేయడం చాలా సిగ్గుచేటన్నారు. తమ పర్మిట్ రిజిస్ట్రేషన్ లను వెంటనే జరపాలని ప్రభుత్వానికి అనేకసార్లు మొరపెట్టుకున్నప్పటికీ యువ వైద్యుల పట్ల కూటమి సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరిగింది. అనేకసార్లు యువ వైద్యులు రాష్ట్రంలో ఉన్నటువంటి మంత్రులను కలిసి వినతి పత్రాలు సమర్పించి తమ బాధలను చెప్పుకున్నప్పటికీ ఎలాంటి స్పందన రాలేదు. నాలుగు రోజులుగా విజయవాడలో ఏపీ మెడికల్ కౌన్సిల్ కార్యాలయంలో ఉన్న హెల్త్ యూనివర్సిటీ వద్ద నిరసన తెలిపారు. పోలీసులు రౌడీల మాదిరిగా యువ వైద్యులకు అండగా నిలిచినటువంటి విద్యార్థి సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టులు చేసి రాత్రి వరకు పోలీస్ స్టేషన్లో పెట్టడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి యువ వైద్యుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు నిర్వహిస్తామని కూటమి ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామన్నారు.

# అల్లూరి జీవితం ఆదర్శనీయం

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితం మనందరికీ ఒక గర్వకారణమే కాక ఒక మార్గదర్శక శిఖరంగా నిలుస్తోందని అని అన్నారు. అల్లూరి చూపిన ధైర్యం త్యాగం దేశభక్తి మనమందరం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి.మాట్లాడుతూ.. నేటి యువత అల్లూరి దేశభక్తిని ఆదర్శంగా తీసుకోవాలని, వారి ఆశయాలకు అనుగుణం గా స్ఫూర్తిదాయకంగా దేశానికి సేవలందించాలని పిలుపునిచ్చారు. స్వరాజ్య సంగ్రామం చరిత్రలో జాతికి అల్లూరి సీతారామరాజు చేసిన సేవలు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖింప బడతాయన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన మహనీయుడని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశభక్తి కలిగిన మహనీయుడని మానవతావాదిగా నాయకత్వ లక్షణాలతో విలక్షణమైన వ్యక్తిత్వాన్ని కలిగి నిత్యం ధ్యానం పూజలతో జీవన శైలి ని కొనసాగిస్తూ గొప్ప స్వాతంత్ర సమరయోధుడిగా అవతరించారని జాయింట్ కలెక్టర్ తెలిపారు.



కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుండే మహనీయుల త్యాగాలను గుర్తుంచుకోవాలని, స్వాతంత్ర సమరం కోసం పోరాడిన గొప్ప పోరాటయోధుడైన అల్లూరి జీవితాన్ని తెలుసుకొని స్ఫూర్తిదాయకులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మలోలా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులు, పర్యాటక శాఖ అధికారి జయ కుమార్, గిరిజన పాఠశాలల విద్యార్థులు వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, నాయకులు సాకే లక్ష్మీనరసింహ, సుధాకర్ యాదవ్, దలవాయి వెంకటనారాయణ, వన్నురప్ప, నెట్టెం బాలకృష్ణ, దాదా ఖలందర్, ఇస్మాయిల్, బండి కాశీ విశ్వనాథ్, ఈడిగ నాగభూషణం, వేలూరు మారుతి నాయుడు, డాక్టర్ హరి, మనోహర్, రామకృష్ణ, పలువురు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల ప్రతినిధులు ,విజిలెన్స్ కమిటీ సభ్యులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన

▸▸ మొదటి పేజీ తరువాయి

బత్రేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇంటింటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ఇంటి వద్దకు వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల రూ. 4 వేలు,రూ. 6 వేలు రూ. 15 వేలు లకు పెంచి పేదలకు ఆర్థిక భరోసా కూటమి ప్రభుత్వంకె దక్కుతుందన్నారు. పింఛన్ దారుడు మృతి చెందితే స్పౌజ్ కింద వచ్చే నెలలో వితంతు పింఛన్ అందజేసి కన్నీళ్లు తుడిచి పేదలకు ధైర్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటున్నారు. ఏడాది కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముబారక్, నాయకులు మేడా శంకర్, బత్రేపల్లి మల్లికార్జున,రాము, కిట్ట, పార్థసారథి, సర్పంచ్ వెంకట నారాయణ, పలు శాఖల అధికారులు, సచివాల సిబ్బంది టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొహరం పండుగ సందర్భంగా వీధిలైట్లు ఏర్పాటు.. సర్పంచ్ చిన్న రంగా రెడ్డి



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని కమ్మూరు గ్రామం నందు మొహరం పండుగ సందర్భంగా, గ్రామ సర్పంచ్ చిన్న రంగారెడ్డి ఆధ్వర్యంలో వీధిలైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రంగారెడ్డి మాట్లాడుతూ. పీర్ల పండగ సందర్భంగా అలాగే వర్షాకాలం రాత్రి సమయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. మొహరం పండుగ పురస్కరించుకొని వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగింది.

# బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానించిన టిడిపి నాయకులు వెంకటేశులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల పరిధిలోని నాగేపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల నందు గత ఐదు సంవత్సరాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న హెడ్మాస్టర్ తిమ్మప్ప, ఉపాధ్యాయులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశులు గ్రామ వాసులు అందరు కలిసి ఘనంగా సన్మానించారు. హెడ్మాస్టర్ తిమ్మప్ప గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాల నందు ఎన్నో సదుపాయాలు సేవలు పిల్లలకు అందించారు. శుక్రవారం రోజున తిమ్మప్ప ఉపాధ్యాయులు నాగేపల్లి నుండి నింబగల్లుకు బదిలీ అవుతున్న తెలియగానే అక్కడున్న గ్రామ ప్రజలు చదువుతున్న పిల్లలు చాలా బాధపడ్డారు. అనంతరం ప్రతి ఉపాధ్యాయులు ఒక్కరు ఏదో ఒక రోజున ఏదో గ్రామానికి కచ్చితంగా బదిలీ కావాల్సిందేనని తిమ్మప్ప ప్రజలకు తెలిపారు. వారు ఈ పాఠశాలకు చేసిన సేవలకు గుర్తుగా గ్రామ ప్రజలందరూ సంతోషంగా హెడ్మాస్టర్ తిమ్మప్పకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త వెంకటేశ్వర్లతో పాటు గ్రామ ప్రజలు, పాఠశాల పిల్లలందరూ పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయంను తనిఖీ చేసిన ఎంపీడీవో

## ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించండి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శుక్రవారం అంకంపల్లి సచివాలయంను ఎంపీడీవో టీ లక్ష్మీనారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకొని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాణాంగంలో తాగునీటి పైపులైను పరిశీలించి విద్యార్థులకు తాగునీటి సమస్య తలెత్తుకుండా చూడాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అలాగే విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం సక్రమంగా అందిస్తున్నారా లేదా అని భోజనం ఏజెన్సీలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వము అందించే మెనూ ప్రకారం ఏజెన్సీలు సక్రమంగా నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ కార్యక్రమంలో భాగంగా పల్లెవనం ప్లాంటేషన్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లో ఈఓఆర్డి శివరంజని, ఏపీఓ మురళీకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, ఎఫ్ ఏ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలో ప్రజలు సుభిక్షం – ఎమ్మెల్యే



గుత్తి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న సుపరిపాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని బేతాపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయన తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కు గ్రామ నాయకులు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీనివాసులు తహశీల్దార్ పుణ్యవతి మండల కన్వీనర్ బర్ధివలితో కలసి ప్రతి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఎడాది పాలనపై ప్రజలతో అడిగి తెలుసుకొని పథకాలపై అవగాహన కల్గించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం అర్థిక లోటు ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడు ఇంటికి పెద్ద కొడుకులా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేయడం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వంలో ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అందరికి తల్లికివందనం పథకంతో తల్లి ఖాతాలో డబ్బులు వేసిన ఘనత చంద్రబాబు నాయడుకే దక్కుతుందని తెలిపారు. అన్నదాత సుఖీభవ, మెగా డీయస్సీ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు యంకే చౌదరి, అసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ లు చికెన్ శీనా, రమేష్, నాయకులు ప్రతాప్, యుగంధర్, రంగప్ప, ఆధినారాయణ, డీలర్ నాగరాజు, గోవర్ధన్ గౌడ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, సిఐ వేంకటేశ్వర్లు, ఏస్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ చదువుతున్న యువతి ఇంటి నుంచి అలిగి వెళ్లిపోగా మూడు గంటల్లో ట్రేస్ చేసిన సిఐ శ్రీకాంత్ యాదవ్,

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో,,మేనమామ మందలించాడని ...డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న యువతి ఇంటి నుంచి అలిగి వెళ్లిపోగా ,,బాధితుల వద్ద నుంచి, ఫిర్యాదు తీసుకొని మూడు గంటల్లో అమ్మాయిని ట్రేస్ చేసి బంధువులకు అప్పజెప్పిన రెండో పట్టణ సిఐ శ్రీకాంత్ యాదవ్ రెండవ పట్టణ సిఐని ప్రత్యేకంగా అభినందించిన ఉన్నతాధికారులు.

# అనంతలో బుల్లెట్ రాయుళ్లపై పోలీసుల ఉక్కు పాదం.

**40 బుల్లెట్ బండ్లపై చలానాలు వేసి సైలెన్సర్లు తొలగించి జరిమానా విధింపులు.**

**ఇంకొకసారి శబ్దాలు చేస్తూ అనంతపురం నగరంలో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ వెంకటేష్ నాయక్ హెచ్చరిక.**

అనంతపురం క్రైమ్. మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో గత కొన్ని రోజులుగా బుల్లెట్ బైక్ పైన వెళ్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అనంతపురం ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్.. అనంతపురం నగరంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నగరం మొత్తం కలియతిరిగి బుల్లెట్ బండ్లలో వెళ్తూ శబ్దాలు చేస్తున్న యువతని ట్రేస్ చేసి పట్టుకొని వారిపై జరిమానాలు విధించారు. బుల్లెట్ బైక్ ల కు ఉన్న సైలెన్సర్లను తీసివేశారు. ఇంకోసారి ఇలా చేస్తే కఠిన చర్యలు తప్పని హెచ్చరికలు జారీ చేశారు నగరంలో ట్రాఫిక్ శబ్దాలు చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని గత కొన్ని రోజులుగా వచ్చిన ఫిర్యాదులు మేరకు ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు వెంకటేష్ నాయక్ మీడియాకు తెలిపారు.

# మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు ఘన నివాళులు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణం లో అవోపా వారి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అవోపా అధ్యక్షుడు దారా రాము మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన కొణిజేటి రోశయ్య రాజకీయంలో అంచెలం చెలుగా ఎదుగుతూ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఆవోపా ఆధ్వర్యంలో కసాపురం రోడ్ మంజు మెడికల్ నందు ఉదయము 7గంటలకు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి తదుపరి షుగర్ టెస్ట్ (రక్త పరీక్ష) కార్యక్రమం చేయడమైందన్నారు. ఈ కార్యక్రమా నికి మెడికల్ క్యాంప్ చైర్మన్ గా వేల్చూరి రవి కందురి మంజు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్షుడు దారా రామ్మోహన్, కార్యద ర్శి కొప్పరపు సుబ్రమణ్యం, కోశాధికారి కోటా రఘు బాబు, ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ గోపా జగదీష్, ఆవోపా సభ్యులు ప్రోగ్రాం కమిటీ చైర్మన్ జయంతి, వెంకట రాజేంద్రన్, శివకుమార్, సోమనాథ్, చెన్నకేశవు లు మల్లికార్జున, వేణు, కిషోర్, సురేష్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన పీర్లు.. మతసామరస్యానికి ప్రతీకగా వన్నూరుస్వామి ఉత్సవాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా మొహరం పండుగ వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ముజావర్లు తెలిపారు. అందులో భాగంగా బెలుగుప్ప గ్రామంలో పీర్ల చావడిలో పీర్ల దేవుళ్ల శుక్రవారం కొలువుదీరారు. అనంతరం ముజావర్లు మాట్లాడుతూ మొహరం వేడుకల్లో భాగంగా శనివారం చిన్న సరిగేత్తు, సోమవారం పెద్ద సరిగేత్తు నిర్వహిస్తారని అలాగే సోమవారం పానకాల, చెక్కర చదివింపులు కార్యక్రమాలు నిర్వహిస్తారని, మంగళవారం జలిధి కార్యక్రమంతో మొహరం వేడుకలు ముగిస్తాయని ముజావర్లు తెలిపారు. కొలువుదీరిన పీర్ల స్వాములకు భక్తులు దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## "సుపరిపాలన, తొలి అడుగు"లో ప్రభుత్వ విప్ కాలవ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని 2029 నాటికి కూటమి మరింత బలం పుంజుకుంటుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. " సుపరిపాలన - తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 18వ వార్డులో ఉదయం, మండలంలోని ఆవులదట్లలో సాయంత్రం ఆయన ఇంటింటికి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ఆయన ప్రజలకు వివరించారు. ఇప్పటికే అమలు చేసిన సామాజిక భద్రత పింఛన్ రూ.3 వేల నుండి 4 వేలకు పెంపు, ఉచిత గ్యాస్, తల్లికి వందనం పథకాల అమలును వివరిస్తూనే త్వరలోనే అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రూ.20వేల ఆర్థిక సహాయం, మహిళలకు ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పన గురించి వివరించారు. ప్రజలకు ఎలాంటి కష్టాలు వచ్చినా ఆదుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బీగాల వేణు, పసుపులేటి రాజు, టంకశాల హనుమంతు, గాజుల వెంకటేశులు, పురుషోత్తం, ప్రశాంతి, సుమలత తో పాటు మండలంలో మండల కన్వీనర్ హనుమంతు, విజయ్ కుమార్(అప్పాజి), రామస్వామి, గ్రామ సర్పంచ్ వన్నూరుస్వామి పాల్గొన్నారు.

**పోలవరం, బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునే వారు సీమద్రోహులు :**

పోలవరం, బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునే వైకాపా నాయకులు సీమద్రోహులని ప్రభుత్వ విప్. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. ఈమేరకు ఆయన శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. సాగునీటి హక్కులను వివాదస్పదం చేస్తూ జాతీయ హరిత ట్రిబ్యునల్ లో భారీ ఎత్తున ఫెనాల్టీ వేయించుకున్న దౌర్భాగ్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అని దుయ్యబట్టారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో సీమ సాగునీటి ప్రయోజనాలను కాలరాచి వేల కోట్ల ప్రజాధనాన్ని దోపిడీ చేసిన స్వార్థపరులు వారిద్దరే అని ఆరోపించారు.

**బీటీపీకి కృష్ణాజలాలను తీసుకువస్తాం**

జీడిపల్లి రిజర్వాయర్ నుండి భైరవాని తిప్ప ప్రాజెక్టు (బీటీపీ) కు కృష్ణ జలాల తరలింపు ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు రైతులకు భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఇరిగేషన్ అధికారులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. ఆగిపోయిన జీడిపల్లి, బీటీపీ పనులను శనివారం పునః ప్రారంభించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. గత టీడీపీ పాలనలో రూ.968 కోట్ల నిధులు మంజూరు చేయిస్తే 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఆ పనులను పూర్తిగా స్తంభింప జేసిందని ఆరోపించారు. ఆగిపోయిన పనులను ప్రారంభించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ కార్యరూపం దాల్చుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ఒకే నియోజకవర్గం.. ముగ్గురు ఎమ్మెల్యేలు..!







**శింగనమల,మేజర్ న్యూస్ :** ఒక నియోజకవర్గంలో ముగ్గురు ఎమ్మెల్యేలుగా వుండటం అరుదుగా కనిపిస్తోంటుంది.అది శింగనమల నియోజకవర్గం అందులో ముగ్గురు ఎమ్మెల్యేలుగా ఉన్నారు.వారు కాలవ శ్రీనివాసులు, బండారు శ్రావణిశ్రీ,ఎంఎస్ రాజు, వీరు ముగ్గురు శింగనమల నియోజకవర్గ వాసులే, శింగనమల మండలం అలంకరాయిని పేట గ్రామానికి చెందిన ఎంఎస్ రాజు మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. బుక్కరాయసముద్రం మండలం సిద్ధరాంపురం గ్రామానికి చెందిన బండారు శ్రావణిశ్రీ శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బుక్కరాయసముద్రం మండలం కేకే అగ్రహారానికి చెందిన కాలవ శ్రీనివాసులు రాయదుర్గం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. అందులోను ఉమ్మడి అనంతపురం,సత్యసాయి జిల్లాలకు సంబంధించి రెండు ఎస్సీ రిజర్వ్డ్ నియోజకవర్గాలు శింగనమల నియోజకవర్గ వాసులే ఎమ్మెల్యేలు గా ప్రాతినిత్యం వహిస్తుండటం గొప్ప విషయమే. శింగనమల నియోజకవర్గానికి మాత్రం ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారు. వారి ముగ్గురూ వేరు వేరు అసెంబ్లీ స్థానాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.కానీ వారి సొంత నియోజకవర్గం మాత్రం శింగనమల అసెంబ్లీ సెగ్మెంట్లలోనే అది కూడా ఒకే మండలంలో ఇద్దరు ఎమ్మెల్యేలు,మరోక మండలంలో ఒకరు ఎమ్మెల్యేగా ఉండటం కూడా గమనార్హం.వారిలో ఇద్దరు అనంతపురం జిల్లాలో ఎమ్మెల్యే లుగా నాయకత్వం వహిస్తుండగా,మరొకరు శ్రీ సత్యసాయి జిల్లాలో ఎమ్మెల్యేగా నాయకత్వం వహిస్తున్నారు.వివరాలోకి వస్తే శింగనమల నియోజకవర్గంనకు చెందిన బండారు శ్రావణిశ్రీ,ఎంఎస్ రాజు,కాలవ శ్రీనివాసులు ఆ ముగ్గురు నేతలు శింగనమల నియోజకవర్గంనకు చెందిన ఎమ్మెల్యేలు, కాగా వారిలో కాలవ శ్రీనివాసులు రాయదుర్గం నియోజకవర్గంనకు ఎమ్మెల్యేగా ప్రాతినిత్యం వహిస్తుండగా, ఎంఎస్ రాజు మడకశిర నియోజకవర్గంనకు ఎమ్మెల్యేగా ప్రాతినిత్యం వహిస్తుండగా,మరొకరు బండారు శ్రావణిశ్రీ శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రాతినిత్యం వహిస్తున్నారు.

## రెన్యూ ప్రాజెక్టు పై తప్పుడు ఆరోపణలు మానుకోండి : ఎమ్మెల్యే

### రెన్యూ సోలార్ ప్రాజెక్టు రావడం ఒక అదృష్టం



**గుత్తి, మేజర్ న్యూస్ :** రూ.22వేల కోట్లు పెట్టుబడితో ముందుకొచ్చిన రెన్యూ సోలార్ ప్రాజెక్టుకు స్వచ్ఛందంగా భూములు ఇస్తున్న రైతులను మభ్యపెట్టే విధంగా తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. మండలంలోని బేతాపల్లి గ్రామంలో శుక్రవారం గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్, ఆర్డీవో శ్రీనివాసులు, తహశీల్దార్ పుణ్యవతి, యంపిడిఓ ప్రభాకర్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యం తో 22వేల కోట్లు పెట్టుబడితో సోలార్ ప్రాజెక్టు బేతాపల్లి గ్రామానికి తీసుకురావడం ఈ ప్రాంత వాసులకి అదృష్టం అన్నారు. కరవు సీమలో పంటలు పండగా చేసిన అప్పులు తీరక సతమతమవుతున్న రైతన్నలకు సంవత్సరం కు ఎకరాకు రూ.35వేలు ఇస్తు రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా సోలార్ ప్రాజెక్టు వల్ల చదువు కని ఉపాధి లేని నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారు. 2014లోని టిడిపి ప్రభుత్వ పాలనలో కియా కంపెని తీసుకొచ్చి ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కాకుండా కియా కంపెని దేశంలో చెప్పుకునే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేశారన్నారు. ఇలాంటి కంపెనీలు మన ప్రాంతానికి రావడం ఒక వరం అన్నారు రాబోయే రోజుల్లో బావితారలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. కొందరు స్వార్థ రాజకీయాలు చేస్తు తప్పుడు ప్రచారాలు చేస్తుంటారు, అలాంటివి రైతులు నమ్మకండి రైతులు మీ భూములు మీ పేరుతోనే ఉంటాయి ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దండి ధైర్యంగా భూముల ఇవ్వండి, నేను ఎమ్మెల్యేగా కాదు నేను రైతు బిడ్డనే ఎలాంటి సమస్య వచ్చినా నేను ఉన్నాను అంటూ రైతులకు భరోసా ఇచ్చారు. సాగులో ఉన్నా తమ అసైన్మెంట్ భూములను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా కంపెనీ వారు అంగీకరించలేదని కొందరు రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే కంపెనీ వారితో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు యంకే చౌదరి, మండల కన్వీనర్ బద్దివలి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, రాజా ప్రతాప్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## జి పాట్ 2025లో జేఎన్టీయూఏ ఓటిపిఆర్ఐ విద్యార్థుల ప్రతిభ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జేఎన్టీయూఏ అనంతపురం అనుబంధం తైల సాంకేతిక, ఔషధ పరిశోధనా సంస్థ కు చెందిన విద్యార్థులు జి పాట్ 2025 ప్రవేశ పరీక్ష లో అఖిల భారత స్థాయిలో ర్యాంకులు సాధించారని సంస్థ సంచాలకులు ఆచార్య జీవి సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ సి. గోపీనాథ్ తెలిపారు.

**ర్యాంకులు సాధించిన విద్యార్థులు :** డి. హేమంత్ కుమార్ ( అఖిల భారతస్థాయి ర్యాంకు (204), కె.గురుచరణ్ ( అఖిల భారత స్థాయి ర్యాంకు: (2,484) జి. దేవి ప్రియ (3,828), ఎస్. కుష్వంత్ (4058), ఈ సందర్భంగా మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులను సంస్థ సంచాలకులు ఆచార్య జీ.వి . సుబ్బారెడ్డి ప్రిన్సిపల్ డాక్టర్ సి. గోపినాథ్, బోధనా సిబ్బంది అభినందిస్తూ జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు.

## భక్తిశ్రద్ధలతో చిన్నసరిగెత్తు ఉత్సవం



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని లద్దువారి పీర్ల చావిడి, చమ్మువారి పీర్లచావిడి, ఊరువాకిలో లో కొలువుదీరిన పీర్ల దేవుళ్ల చిన్నసరి గెత్తును శుక్రవారం తెల్లవారు ఝూమున భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. గురువారం రాత్రి పీర్లచావిళ్ల వద్ద అగ్నిగుండం ఏర్పాటు చేశారు. ఈ అగ్నిగుండంలోకి భక్తులు నడిచి వెళ్లి తమ భక్తిని చాటుకున్నారు. తెల్లవారుఝూమున పీర్లను పురవీధు ల్లో ఊరేగించారు. ఈ పీర్ల ఉత్సవంలో ముజావర్లు లద్దు మహమ్మద్ షఫీ, నూర్ మహమ్మద్, లద్దు ఖాసిం, చమ్మా ఇబ్రహీం మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్న సరిగెత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భాష్యం పాఠశాల విద్యార్థుల ర్యాలీ..




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం భాష్యం విద్యాసంస్థల విద్యార్థులు వన మహోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. నగరంలోని మున్సిపల్ ఆఫీస్ దగ్గర నుండి వయా సప్తగిరి సర్కిల్ మీదుగా భాష్యం స్కూల్ వరకు మొక్కలను పెంచాలని నినాదాలు చేస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు . భాష్యం పాఠశాలలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి మొక్కలను రక్షించాలని మొక్కలు మనకు ప్రాణవాయువును, ఆహారాన్ని అందిస్తాయని ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే మొక్కలు నాటడం అలవర్చుకోవాలని ప్రతి ఒక్కరు ఇంటికి వెళ్లిన తర్వాత తమ పరిసరాలలో ఒక మొక్క నాటి దాన్ని జాగ్రత్తగా రక్షించాలని ఆ పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. భాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, డైరెక్టర్ సాకేత్ రామ్, సీఈఓ అనిల్ కుమార్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో భాష్యం విద్యా సంస్థల అనంతపురం జిల్లా జెడ్ .ఇ .ఓ రవివర్మ, ప్రిన్సిపల్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బ్రహ్మణపల్లిలో సైబర్ మోసాలపై అవగాహన

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ .జగదీష్ ఆదేశాలతో కూడేరు మండలం బ్రహ్మణపల్లి NCC క్యాంపులో ఎన్సీసీ కేడెట్లకు సైబర్ మోసాలపై అనంతపురం సైబర్ విభాగం పోలీసులు అవగాహన చేశారు. కొరియర్ పేరుతో జరిగే మోసాలు, చైల్డ్ ఫోర్నోగ్రఫీ, డిజిటల్ అరెస్టు, ఓటీపీ మోసాలు, ఫేక్ లోన్ యాప్స్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు, లక్షలు పెట్టుబడి పెడితే కోట్లు ఇస్తామని నమ్మబలకడం,వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్, తదితర సైబర్ మోసాల గురించి క్షుణ్ణంగా వివరించారు. సైబర్ నేరానికి గురికాకుండా ఉండాలంటే ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలి? నేరం జరిగిన పక్షంలో ఏ విధంగా 1930 కు ఫిర్యాదు చెయ్యాలి? నేరం జరిగిన గంటలోపు (గోల్డెన్ అవర్) ఫిర్యాదు చేస్తే ఎటువంటి సత్ ఫలితాలు వస్తాయి, ఫిర్యాదు సమయంలో దర్యాప్తు అధికారులకి సమర్పించాల్సిన ఆధారాలు ఏమిటి వాటిని ఎలా సేకరించాలి? మొదలగు విషయాలపై కేడెట్లను చైతన్య పరిచారు. అనంతపురం పోలీస్ సైబర్ సెల్ సిబ్బంది షేక్షావలి మరియు 500 మంది ఎన్సీసీ కేడెట్లు పాల్గొన్నారు

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నల్లమాడ, మేజర్ న్యూస్:మండల పరిధిలోని కుటాలపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా వివిధ ప్రాంతాలకు బదిలీ కావడం జరిగింది. శుక్రవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, నల్లమాడ సర్పంచ్ రమావత్ భారతి చాంప్లా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సుదీర్ఘకాలంగా పని చేసిన ఉపాధ్యాయులు బదిలీ కావడంతో వారి సేవలు కొనియాడి స్వర్గీయ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధా కృష్ణ మెమోటోలను అందజేసి, పూల మాలలు వేసి, దుశ్యాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వేమ నారాయణ ను ఘనంగా సన్మానించారు. నూతనంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఎం ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, ఎం ఆర్ సి సిబ్బంది మహమ్మద్ రఫీ, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 'సూర్య' కథనంపై స్పందన
## చెత్తను తొలగించిన అధికారులు

తలుపుల, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని ప్రకాష్ నగర్ లో వారం పది రోజులైనా చెత్తను తరలించకుండా పారిశుద్ధ్య కార్మికుల నిర్లక్ష్యం, అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ విషయమై శుక్రవారం నేటి సూర్య దినపత్రిక నందు ఇంటి పన్నులు చెల్లించాలి.. అపరిశుభ్రతను తొలగించరు అన్న కథనానికి పంచాయతీ కార్యదర్శి రామప్ప నాయుడు స్పందించారు. శుక్రవారం ఉదయం ప్రకాష్ నగర్ లో కార్మికుల చేత పారిశుధ్య పనులు చేయించి ,చెత్తను తొలగింప చేశారు. అలాగే ప్రతిరోజు ప్రకాష్ నగర్ లో చెత్త తొలగింపు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. తమ సమస్యను పరిష్కరించిన సూర్య దిన పత్రికకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వానికి ప్రజలలో ఆదరణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కూటమి ఏడాది పాలనలో సూపర్ సిక్స్ హామీలు అమలుతో ప్రజలలో విశేష ఆదరణ లభిస్తుందని టిడిపి ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలలో కూటమి ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, సూపర్ సిక్స్ లో మిగిలిన హామీలను త్వరలోనే ప్రభుత్వం ప్రజలకు చేరవేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వల్లపు నాగేంద్ర, వాల్మీకి సాధికార సభ్యులు కందుల ఓబుళపతి ,మండల ఐటీడీపీ అధ్యక్షులు బిల్లే బాలఉజ్జినప్ప ,బూత్ కన్వీనర్ ఎగ్గిడి మురళి, నాయకులు సుధాకర, అక్కులన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెల్టు షాపులను నియంత్రించాలని వినతి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండల వ్యాప్తంగా ఉన్న బెల్ట్ షాపులను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ ఆర్ సి పి పుట్టపర్తి డివిజన్ కార్యదర్శి మొన్న ఏపీ రైతు సంఘం నాయకులు ఆకుతోట రామచంద్రాలు ఇన్చార్జ్ తాసిల్దార్ కు వింత పత్రం అందజేశారు. ప్రభుత్వం బెల్ట్ షాపుల నియంత్రించాలని వైన్ షాపుల నిర్వాహకులకు ఆదేశిస్తుందని మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా వేలుస్తున్నాయని వారు ఇంచార్జ తాసిల్దార్ తో వాపోయారు. విచ్చలవిడిగా మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల యువత మద్యానికి అలవాటు పడి వ్యసనాలకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా గ్రామాలలో వెలిసిన బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టి బెల్ట్ షాపుల నియంత్రణకు చర్ల తీసుకొని ఎలా ఆదేశించాలని తాసిల్దార్ ను కోరారు.

# నాటు సారా నిర్మూలన కార్యక్రమం

**నవోదయం 2.0 పై సూక్ష్మంగా సమీక్ష. -అనంతపురం జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శ్రీ నాగమద్దయ్యు**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అసిస్టెంట్ కమిషనర్ ప్రోహిబిషన్ , ఎక్సైజ్ చంద్రశేఖర్ రెడ్డి , జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి శ్రీ రామ్మోహన్ రెడ్డి, అనంతపురం వారి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని స్టేషన్ల ఇన్స్పెక్టర్లతో స్థానిక జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి, అనంతపురము వారి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాటు సారా నిర్మూలన కార్యక్రమం నవోదయం 2.0 పై సూక్ష్మంగా సమీక్షించారు, అనంతపురము జిల్లాలో 104 నాటు సారా ప్రభావిత గ్రామాల్లో 60 గ్రామాలు ఇప్పటికే నాటు సారా రహిత గ్రామాలుగా ప్రకటించబడ్డాయి. మిగిలిన అన్ని స్టేషన్లలో గ్రామాలలో పాత ముద్దాయిల పై నిఘా ఉంచి నిరంతర దాడులు చేసి నాటు సారాయి నిర్మూలనకు వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. నాటు సారా కేసులో అరెస్టు కావాల్సిన ముద్దాయిలను వెంటనే అరెస్టు చేయాల్సిందిగా ఆదేశించడమైంది. అలాగే ఇప్పటికే నాటు సారా రహిత గ్రామాలుగా ప్రకటించబడ్డ గ్రామాల్లో నిరంతర నిఘా పెట్టాలని మళ్ళీ నాటుసారా నేరాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ధరల ఉల్లంఘనలు, సమయపాలన ఉల్లంఘనల పై, షాపుల వద్ద పరిసరాలు శుభ్రం లేనిచో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించడం జరిగింది. పెండింగ్ లో ఉన్న గ్రేవ్ క్రైమ్ నాన్ గ్రేవ్ క్రైమ్ కేసుల్లో విచారణ త్వరతగిన పూర్తి చేసి ఛార్జిషీట్ నమోదు చేయాలని ఆదేశించడం జరిగింది. పెండింగ్ లో ఉన్న వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకు న్న వాహనాలు త్వరగా వేలం వేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.అలాగే సమీక్షా సమావేశంలో కర్ణాటక సరిహ ద్దు స్టేషన్ల ఇన్స్పెక్టర్లను కర్ణాటక మద్యం మన జిల్లాలోకి రాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. అలాగే కల్లు దుకాణాల్లో తరుచుగా శాంపిల్స్ సేకరించి కల్తీ కల్లును నిరోధించాలని ఆదేశించారు

# సుపరిపాలన తొలి అడుగులో పాల్గొన్న తెదేపాశ్రేణులు



అమరాపురం మేజర్ న్యూస్ జులై 04: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బాగంగా ఎమ్మెల్యే టీటీడీ పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు మరియు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర ప్రధనకార్యదర్శి శ్రీనివాసమూర్తి ఆదేశాల మేరకు అగ్రహారం మరియు కేశివరం గ్రామాలలో, ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచి కూటమి ప్రభుత్వం చేస్తున్న సుపరిపాలనలను వివరిచారు. మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల జయకుమార్ కార్యదర్శి నాగరాజు, క్లస్టర్ కన్వీనర్ నవీన్, మాజీ జడ్పీటీసీ నరసింహమూర్తి, శివరుద్రప్పా, చంద్రశేఖర్ గౌడ్, రాధాకృష్ణ, సర్పంచ్ ధనుంజయ, కో కన్వనర్ చెన్నప్ప, మంజు తారక్, పిఎస్ ప్రసాద్, దాదు, మార్కెట్ యార్డు మెంబర్ విరూపాక్ష, శివకుమార్ యాదవ్, కే శివరం రమేష్, మండల సీనియర్ నాయకులు డీలర్ ఉప అధ్యక్షులు స్టూడియో హనుమంతు, కేశవరం పంచాయతీ కన్వీనర్ చిక్కన్న, ప్రభు, ఈశ్వరప్ప, మద్దనకుంట రఘు, నాగరాజు, రామలింగ, నగేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లు మంజునాథ, గిరీష్, వెంకటేష్ అగ్రహారం మరియు కే శివరం గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లతో ఆత్మీయ సమ్మేళన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ..

మడకశిర మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలో గల ఆటో డ్రైవర్లతో సమావేశాన్ని నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రతి ఆటో మీద పోలీస్ స్టేషన్ వారు అందించిన సీరియల్ నెంబర్ను వేయించుకోవాలి. ఆటోలో ఎక్కిన ప్యాసింజర్లను సంస్కారవంతంగా మాట్లాడి జాగ్రత్తగా గమ్యానికి చేర్చాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆటో డ్రైవర్లు వెళ్లకూడదని నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్ల అందరూ కూడా చట్ట విరుద్ధ పనులకు పాల్పడకూడదని కర్ణాటక మద్యం తరలించడం ఇలాంటివి గాని చేయకూడదని మరియు పేకాట శిబిరాలు ఎక్కడైనా నిర్వహిస్తున్నట్లు తెలిసిన యెడల ఎస్ఎంఎస్ ద్వారా తెలియపరచాలని ఆటో నడిపేటప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పలు సూచనలు పాటిస్తూ జాగ్రత్తగా నడపాలని ప్రతి ఆటోకు ఇన్సూరెన్స్ డ్రైవర్ కు లైసెన్స్ తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని. అంతేకాకుండా రొళ్ల,అగలి, గుడిబండ, అమరాపురం, మండల కేంద్రంలోని ఆటోలకు సుంకాలు వసూలు చేయడం,నిలిపివేయాలని ఆదేశించారు. రేపటి రోజు నుండి ఎవరైనా సుంకం విషయంలో ఇబ్బంది పెడితే ఎస్ఎంఎస్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలతోపాటు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,కన్వీనర్లు కౌన్సిలర్లు మడకశిర పట్టణ పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థలు బలోపేతం కావాలి
### - హిందూపురం మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్

హిందూపురం మేజర్ న్యూస్: హర్యానా గుర్గావ్ నందు రెండు రోజుల మున్సిపల్ చైర్ పర్సన్ ల జాతీయ సదస్సులో భాగంగా సదస్సులో హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు రోజులు పాటు వివిధ మున్సిపాలిటీలు కార్పొరేషన్లు సాధించిన ప్రగతి పై అవగాహన కల్పించారు. పలు అంశాల పై చర్చలు జరిపారు. స్థానిక సంస్థలు తక్కువ ఆదాయ వనరులు కలిగి ఉంటాయని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అండగా నిలిచి, నిధులు కేటాయించడంతో పాటు స్థానిక సంస్థలను బలోపేతం కావడానికి పెద్ద చర్యలు చేపట్టాలని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యానికి ఇంజన్ లాంటివారని మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ తెలియజేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా మునిసిపల్ చైర్ పర్సన్ లు హర్యాన గవర్నర్ దత్తాత్రేయ ని ప్రత్యేకంగా మాట్లాడడం జరిగినది.



# కంది విత్తనాన్ని సద్వినియోగం చేసుకోండి

**-వేరుసెనగకు అంతర పంటగా మరో పంట వేసుకోండి**
**-రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**

**రామగిరి మేజర్ న్యూస్** ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందించే కంది విత్తనాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం నసనకోట గ్రామంలో రైతులకు కంది విత్తనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. గ్రామ పరిధిలోని రైతులకు ఎల్.ఆర్.జి 52, 105 రకం విత్తనం కందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో రైతులు వేరుసెనగతో పాటు కందిని అంతర పంటగా వేసుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. కొన్ని చోట్ల కంది మాత్రమే వేసుకుంటురాన్నారు.



వేరుసెనగతో పాటు కచ్చితంగా అంతర పంటగా మరో రకం పంట వేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే కంది విత్తనాన్ని ఎవరూ బయట విక్రయించకూడదన్నారు. వ్యవసాయశాఖ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# ఏడాది పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కనిపిస్తోంది

**-సుబ్బరావుపేట గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం**
**-ఎంపీ పార్థసారథితో పాటు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసిన శ్రీరామ్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి కనిపిస్తోందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం మండలం సుబ్బరావుపేట గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీ పార్థసారథితో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శ్రీరామ్ ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుంచి మంచి స్పందన కనిపించింది. కొన్ని చోట్ల పథకాలు అందని వారు శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఏడాది పాలనలో దాదాపు 90శాతం హామీలు నెరవేర్చామన్నారు. కూటమి వచ్చాకనే గ్రామాల్లో మార్పు కనిపిస్తోందన్నారు. మరోవైపు ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ ఏడాది పాలనలో రాష్ట్రంలో ఎంతో మార్పు కనిపిస్తోందన్నారు. అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టుల్లో వేగం కనిపిస్తోందన్నారు. అలాగే



రాష్ట్రానికి పెట్టుబడులు రావడం, ఉద్యోగల కల్పనపై ప్రజల్లో సంతోషం కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, మాజీ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, మాజీ జడ్పిటిసి మేకల రామాంజనేయులు, టిడిపి మండల కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శి భీమినేని విజయ సారథి చౌదరి, ఫణి కుమార్, చిగిచెర్ల రాఘవరెడ్డి, తోట కురుబ అనిల్ కుమార్, బొట్టు కిష్ట, జింకల రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండలంలోని కోగిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు హరుకిరణ్ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో బదిలీపై వెళ్లినటువంటి ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన సభలో ముఖ్య అతిథిగా సర్పంచ్ రమా రామకృష్ణ, కమిటీ చైర్మన్ వశికేరప్ప, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు వెంగప్ప విశిష్ట అతిథి హాజరయ్యారు. ముఖ్య అతిథిగా టీడిపి సీనియర్ నాయకుడు టైలర్ అంజనేయులు, కోగిర జయచంద్ర రెడ్డి తదితరులు హాజరయ్యారు. బదిలీపై వెళ్లేటువంటి వెంకటేశులు, పోతులయ్య, శివయ్య, ఆదినారాయణ, పిడి శ్రీదేవి తదితరులు బదిలీపై ఇక్కడి నుండి వెళ్లారు వారికి స్థానిక ఉపాధ్యాయులు జాబిలి చాంద్ భాష, హసీనా భాను, రామాంజనేయులు ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు జ్ఞాన దీపం లాంటివారు అందకారాన్ని, అజ్ఞానాన్ని తొలగించేవారు ఈ పాఠశాలకు బదిలీపై వెళిటువంటి ఉపాధ్యాయులందరూ ప్రతి ఒక్కరు కూడా అవిశ్రామంగా శ్రమించి విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి నిరంతరంగా కృషి చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఓబులేషు మరియు పిడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డోర్ టు డోర్ కార్యక్రమానికి విశేష స్పందన

**రామగిరి మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ,రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు సుపరిపాలన లో తొలి అడుగు మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం రామగిరి పంచాయతీ లో డోర్ టూ డోర్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముత్యాలు, బూత్ కన్వీనర్ వై నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, సత్య సాయి జిల్లా కార్మిక ఉపాధ్యక్షుడు నాగేష్ నాయుడు, పేపర్ శ్రీనివాసులు, బెస్త మనోహర్, దుర్గప్ప, బి కే సీనా, కే ముత్యాలప్ప , యాల్ల సురేష్, సి సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మద్యం మత్తులో వైసీపీ కార్యకర్త దాడి

**-టిడిపి కార్యకర్త మృతి**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని ముత్తారాయన తండా గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త మద్యం సేవించి గొడవకు దిగి టీడీపీ కార్యకర్త పై కట్టెతో దాడి చేయడంతో లోకేష్ నాయక్ (40) అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. సిఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని ముత్తరాయన తండా గ్రామానికి చెందిన భాస్కర్ నాయక్ మద్యానికి బానిసై గొడవలకు, అల్లర్లకు అలవాటు పడ్డాడని, లోకేష్ నాయక్ మందలించడంతో మనసులో పెట్టుకొని, శుక్రవారం లోకేష్ నాయక్ తన ఇంటి వద్ద అవుకు నీళ్ళు తాపుతుండగా మద్యం తాగి వెళ్ళిన భాస్కర్ నాయక్ గొడవకు దిగి కట్టెతో బలంగా తలపై కొట్టడంతో అతను అక్కడికక్కడే కింద పడి మృతి చెంది నట్లు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సంఘటన జరిగిన వెంటనే ముత్తరాయన తండా గ్రామా నికి టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, శ్రీనివాసులు, రాఘ వనా యుడు తదితరులు చేరుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.



# రైతన్నల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



**ధర్మవరం మేజర్ న్యూస్:** రైతుల సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయరంగ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ ఆహార భద్రత మిషన్ కింద, తురబి పంటలకు ప్రోత్సాహంగా నాణ్యమైన కందుల మినీకిట్ల పంపిణీ చేయడం జరుగుతొందని బిజెపి నాయకులు హరీష్ బాబు పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు శుక్రవారం ధర్మవరం రూరల్ మండలం దర్శినమాల గ్రామంలో పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ధర్మవరం మండలానికి 2,758 కిట్లు, బత్తలపల్లికి 2,085 కిట్లు, తాడిమరికి 1,380 కిట్లు, ముదిగుబ్బ మండలానికి 4,250 కిట్లు కేటాయించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఎన్ ఎఫ్ ఎస్ ఎం మిషన్ ద్వారా మిల్లెట్లతో పాటు కందుల పంటలకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎల్. లక్ష్మా నాయక్, మండల వ్యవసాయ అధికారి ఎన్.ఎమ్. ముస్తఫా, ఎం.పి.ఈ.ఓ రాజేశ్వరి, బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, పోతుకుంట రాజు, ధనుంజయ, మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం రోశయ్య జయంతి వేడుకలు

**ధర్మవరం మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు ధర్మవరంలో కాంగ్రెస్ నాయకులు తుంపర్తిపరమేశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షమీవుల్లా, జిల్లా మైనార్టీనాయకులు తాహీర్, నాయకులు రాజు, సురేశ్, మునాఫ్ల కేక్కట్ చేసిరోశయ్యజయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా రోశయ్య సీఎంగా రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి వీరవిధేయుగా పనిచేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.



# స్వామి వివేకానంద సేవలు చిరస్మరణీయం

**ధర్మవరం మేజర్ న్యూస్:** దేశ సేవకు యువత ఎల్లప్పుడు ముందుండాలని,యువతను ఎల్లప్పుడు ముందుకు నడిపిస్తూ వారిని సన్మార్గంలోవెళ్లేలా కృషిచేసిన స్వామివివేకానంద సేవలు చిరస్మరణీయమని వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కరణం హర్షవర్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం కళాశాలలో స్వామి వివేకానంద వర్ధంతిసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జ్ రమేశ్, అధ్యాపకులు కృష్ణయ్య, శ్రీనివాసులు, జయకృష్ణ, శిరీష, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ మహేష్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో తో పాటు కార్యాలయ అధికారులు సిబ్బంది చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ తెలుగుజాతి ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజు అని, బ్రిటిష్ పాలలను ఎదిరించి స్వరాజ్య సాధనలో ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి పోరాడిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని తెలిపారు. ఆయన చేసిన స్వాతంత్ర పోరాటం చిరస్మరణీయదని తెలిపారు. అందుకే ప్రభుత్వము కూడా అల్లూరీ సీతారామరాజు జయంతి వేడుకలను నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండల సమావేశం

పామిడి, మేజర్ న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తేజోత్స్న ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మండల అధికారులు, గ్రామ స్థాయి అధికారులు తప్పక హాజరవ్వాలని ఆమె కోరారు.

## విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది..

### - వైద్య ఆరోగ్య అధికారి ఫైరోజ్ బేగం..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: సోమిందేపల్లి మండలంలోని కస్తూరిబా వసతిగృహంలో కొంతమంది బాలికలకు అస్వస్థత ఏర్పడిన విషయమై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బాధిత విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పూర్తిగా నిలకడగా ఉందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఫైరోజ్ బేగం తెలిపారు. సోమందేపల్లి కస్తూరిబా వసతిగృహంలో ఆహారం కలుషితమై 17 మంది బాలికలు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సోమందేపల్లి మండలంలోని కెజీబీవీ వసతి గృహంలో ఉదయం నుండి విద్యార్థులకు విరేచనాల సమస్యలు తలెత్తినట్టు సమాచారం అందిందని, ఉదయం 8:00 గంటల సమయంలో ఐదు మంది విద్యార్థినులు విరేచనాలతో బాధపడుతున్నట్టు హాస్టల్ వార్డెన్ పీహెచ్ సి వైద్యాధికారి తెలియజేయగా వెంటనే ప్రాథమిక చర్యలు తీసుకొని పెనుగొండ డిప్యూటీ డిఎంహెచ్ఓ మంజువాణి హాస్టల్‌ను సందర్శించి అక్కడి విషయాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ ఫైరోజా బేగం కు తెలియజేశారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ప్రస్తుతం వైద్య శిబిరం కొనసాగుతోందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఫైరోజ్ బేగం తెలిపారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయినులకు సత్కారం



పామిడి, మేజర్ న్యూస్: మండలంలోని ఖాదర్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయురాలులను శుక్రవారం ఆ పాఠ శాల నిర్మాణ దాత కేశవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం బాబు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులకు బది లీలు సర్వసాధారణ మన్నారు. విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యాబుద్ధులను నేర్పి ఒకే సారి ఐదుగురు ఉపాధ్యాయినీలు బదిలీకావడం బాధాకరమన్నారు. అనంతరం ఉపాధ్యాయినీలకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరిస్తూ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ అంజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ సౌజన్య లక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాడు బ్రిటిష్ వారు భారతీయులను బానిసలుగా చూస్తున్నారని దీని సహించలేని అల్లూరి సీతారామరాజు ఉద్యమం చేపట్టి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, దేశానికి స్వాతంత్రం కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ ప్రజల మనసులో చెరగని ముద్రవేసుకుందని మరపురాని మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

లేపాక్షి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మానేపల్లి పంచాయతీ లో శుక్రవారం లేపాక్షి మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే మానేపల్లి పంచాయతీ లో 30 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, నీటి తొట్టెలు, కొండప్ప దేవస్థానానికి 16 లక్షల తో కమ్యూనిటీ హాల్ నిర్మించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇక్కడ ప్రధాన సమస్యగా ఉన్నటువంటి బీసీ కాలనీలో లో డ్రైనేజీ, మానేపల్లి నుండి గౌరి గాని పల్లి కర్నాటక సరిహద్దు వరకు వెంకటాపురం ప్రధాన రహదారి నిర్మిస్తామని, గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకు రావాలని పేర్కొన్నారు. అనంతరం నాయకుల ఆధ్వర్యంలో మానేపల్లి లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ బదిలీలలో మండలంలోని పలువు ఉపాధ్యాయులు ఇతర మండలాలకు బదిలీ కాగా, కొందరు ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించాయి. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఎస్ టి యు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.సాధారణ బదిలీలు పదోన్నతుల్లో భాగంగా పదోన్నతులు ,బదిలీ పొందిన ఉపాధ్యా యులకు బదిలీపై కొత్తగా మండలానికి వచ్చిన ఉపాధ్యాయులకు స్థానిక ఎం ఆర్ సి నందు ఎస్టీయు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, ఎంఈఓ గోపాల్ నాయక్ మాట్లాడుతూ పవిత్రమైన ఉపాధ్యా య వృత్తిలో ఉంటూ క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం మన సాంస్కృతిలో భాగమన్నారు. అనునిత్యం పిల్లల శ్రేయస్సే ధ్యేయంగా అకుంఠిత దీక్షతో పనిచేస్తూ పిల్లలను భావిభారత పౌరులుగా, జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగేందుకు ఉత్తమ విలువలతో కూడిన విద్యను అందించిన ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు సర్వసాధారణమని తెలిపారు. ఈ సందర్భంగా పదోన్నతులు బదిలీలు పొందిన ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు యాదవ్, శిరీష, మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు మురళి, రమణా నాయక్, షఫీ, శంకర్ , సుదర్శన గోపాల్, షరీఫ్, శంకర్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి ,పూర్ణానంద రెడ్డి, హబీబుల్లా, వరలక్ష్మి , రుక్సానా, లక్ష్మి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జవహర్, మండల అధ్యక్షులు రామాంజినేయులు, శ్రీనివాసులు రెడ్డి, పురుషోత్తం రెడ్డి, కాసిం సాబ్, పర్వత రెడ్డి, ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతాం

### - ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నబి రసూల్



కదిరి,మేజర్ న్యూస్ :ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని ఏపీ పి టి డి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నబి రసూల్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో ఎంప్లాయిస్ యూనియన్ కదిరి డిపో కార్యదర్శి కొండా రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నబి రసూల్, ఎంప్లాయిస్ యూనియన్ డిపో సీనియర్ నాయకులు పిఈ.ఖాన్, గ్యారేజ్ కార్యదర్శి అక్బర్, పురుషోత్తం, డిపో ప్రచార కార్యదర్శి కే. హరికుమార్ పాల్గొని మాట్లాడారు. ఉద్యోగాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కనిపించే ముందు నూతన బస్సులు కొనుగోలు చేయాలని, సిబ్బందిని నియమించాలి కోరారు.ఉచిత బస్సు సౌకర్యం ఆర్టీసీ ఉద్యోగులపై భారం పడకుండా చూడాలని కోరారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల ప్రమోషన్లు చేపట్టాలని తెలిపారు. విజయవాడ లో సిసిఎస్ కార్యాలయం తరలింపు ఆపాలన్నారు. ఉద్యోగుల వైద్య చికిత్సలు పాత పద్ధతిలో కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి డిపో ఎంప్లాయిస్ యూని యన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ మాసోత్సవాలపై అవగాహన ర్యాలీ



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పట్నం వైద్యాధికారి వినోద్ కుమార్, సబ్ యూనిట్ అధికారి దేవ్లానాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్నం గ్రామంలో జాతీయ డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా పురవీధుల దు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని ఉద్దేశించి వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై మాసంలో జాతీయ డెంగ్యూ మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల వలన మలేరియా డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధి అధికంగా ప్రబలే అవకాశం ఉన్నందువలన ప్రతి ఒక్కరూ దోమలు కుట్టకుండా, దోమలు కుట్టకుండా జాగ్రత్త వహించాలన్నారు. సాయంత్రం వేళలో వేపాకు పొగ వేసు కోవాలని, దోమతెరలు తప్పక వాడాలి, శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీటి కాలువలు శుభ్రపరచుకోవాలి, నీటి నిలువలు యందు లార్వాను గుర్తించి లార్వాను నిర్మూలించాలని ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ సూపర్వైజర్ శశిధర్, విజయ శేఖర్ హెల్త్ అసిస్టెంట్లు సురేంద్రనాయక్, ప్రభాకర్ రెడ్డి, మున్వర్ , ఆశా కార్యకర్తలు రమణమ్మ, రామలక్ష్మి పాల్గొన్నారు.

## గర్భిణుల ఆకలి తీర్చడం నా పూర్వ జన్మ పుణ్యం..

### - లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రతి శుక్రవారం జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీలకు రమా మణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు,లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ తెలిపారు. శుక్రవారం దాదాపు 65 మంది మహిళలకు ఉచితంగా పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం ప్రతి వారం లాగే యథావిధిగా నిర్వహించడం జరిగింది. కరణం రమానందన్ తల్లి పేరు మీద మాతృమూర్తులకు, గర్భిణిలకు భోజనం ఉచితంగా అందజేయడం నా అదృష్టం అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, , మిత్ర మండలి పాల్గొన్నారు.

## సోమేశ్ నగర్‌ను సందర్శించిన ఎంపీడీవో



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండలంలోని కదిరి కుంట్లపల్లి పంచాయతీ సోమేశ్ నగర్ ను శుక్రవారం ఉదయం ఎంపీడీవో పోలప్ప, పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ లు సందర్శించారు. కాలనీ భాషలకు తడి పొడి ,చెత్త వేరుగా ఏర్పాటు చేసుకొని కాలనీలోకి వచ్చే గ్రీన్ గ్రీన్ అంబాసిడర్ ఇవ్వాలని సూచించారు. అలాగే కాలనీని పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహిళలకు అవగాహన కల్పించారు. ఏవి ఆర్ ఎస్ కాల్స్ నుంచి వస్తున్నాయని, అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఒకటి నెంబర్ను నొక్కాలని కాలనీవాసులకు సూచించారు.

# విధులలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు

## - వైద్య సిబ్బందిని హెచ్చరించిన సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని వైద్య సిబ్బందిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం శుక్రవారం ఉదయం హెచ్చరించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఎంతో ఆశతో ఆసుపత్రికి వచ్చే వారి కి ప్రత్యేక చొరవతో వైద్య సేవలను అందించాల్సిన బాధ్యత మన అందరిదని గుర్తుంచుకోవాలి అన్నారు. తన దృష్టికి వైద్య సిబ్బందిపై అనేక ఆరోపణలు విధులలో అలసత్వం ప్రదర్శిస్తున్న ఆరోపణలు వస్తున్నాయని వాటిని రూపుమాపేందుకు పెద్ద ఎత్తున కార్యచరణ ను రూపొందిస్తున్నామన్నారు. తరచూ ఫిర్యాదులు అందితే వారిపై కఠిన చర్యలకు కూడా వెనుకాడ బోనని హెచ్చరించారు. వైద్య సిబ్బంది రోగులకు వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా సేవలు అందించాలన్నారు. ఇష్టానుసారమైన వ్యవహారంతో ఆసుపత్రి ఔన్నత్యాన్ని దిగజార్చే విధంగా వ్యవహారం చేయడం సబబు కాదన్నారు. ఆసుపత్రిలో నిత్యం పర్యవేక్షణను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నానని తెలిపారు. వివిధ అంశాలపై సమగ్ర విచారణ చేస్తున్నట్లు వెల్లడించారు. సిబ్బం ది అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. వైద్య సిబ్బంది కొరత ఉన్న విషయం వాస్తవమేనని ఈ అంశానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రత్యేక నివేదికలను అందిస్తున్నామని తెలిపారు. డి ఎం ఈ ఆదేశాల మేరకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దీనికి అనుగుణంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వివిధ రకాలైన సేవలను అందించేం దుకు ప్రత్యేకం గా కృషి చేస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండి మారుతున్న అవసరాల ను ఆధారంగా చేసుకు ని సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు కృషి చేయాలని ఆయన సూచిం చారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వైద్య ఆరోగ్యశాఖ పై నిర్వహించిన సమీక్షలో అసంతృప్తి వ్యక్తం చేశారని దీనితో మరింత చురుకుగా సేవలను రోగు లకు అందించేందుకు కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. రోగులకు ఇబ్బందులు ఎదురైతే 89777 69871 నెంబర్ను సంప్రదించాలని తెలిపారు.

# జేఎన్టీయూఏలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురంలో శుక్రవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను పరిపాలన భవనములో నిర్వహిచారు. ఈ కార్యక్రములో అల్లూరి సీతారామ రాజు చిత్ర పటానికి ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య తో పాటు యూనివర్సిటీ ఉన్నతాధికారులు సిబ్బంది పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. అల్లూరి సీతారామ రాజు చిన్నప్పటి నుండి దైవ భక్తి, నాయకత్వ లక్షణాలు, దాన గుణం అధికంగా ఉండేవి, మన్యం వాసుల కష్టాలను కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటం చేశాడు. వారికి తమ హక్కులను వివరించి, వారిలో ధైర్యాన్ని పెంపొందించి, అన్యాయాలను ఎదిరించే విధంగా



తయారు చేసాడు, భారత స్వాతంత్ర్య పోరాటంలో విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు పాత్ర మరువ లేనిదని పేర్కొన్నారు. ఆయన పోరాటం తెలుగువారికి గొప్ప స్ఫూర్తి అని తెలిపారు. బ్రిటిష్ వారిని ధైర్యంగా ఎదిరించిన వ్యక్తీ అల్లూరి సీతారామరాజు అని గుర్తు చేశారు. ఆయనలోని విశిష్ట వ్యక్తిత్వం, ధైర్య గుణం, సమయపాలన, నీతి, నిబద్ధతను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య పి.ఆర్. భానుమూర్తి, ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, ఆచార్య వైశాలి ఘోర్పడే, ఆచార్య జి.వి. సుబ్బారెడ్డి, ఆచార్య పద్మ సువర్ణ, ఆచార్య ఆర్. కిరణ్మయి, ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య వి.బి. చిత్ర, ఆచార్య ఎ.పి. శివకుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, ఆచార్య భువన విజయ, డాక్టర్ ఎం. అంకారావు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ జే. శ్రీనివాసులు, పి ఆర్ ఓ డాక్టర్ బి. ఓం ప్రకాష్, ఏఆర్లు, భోధన, భోధనేతర సిబ్బంది, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లూరి ఆశయ సాధనకు కృషి చేయాలి : మేయర్



అనంతపురం, మేజర్ న్యూస్ : విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు ఆశయ సాధనకు యువత కృషి చేయాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. అనంతపురం నగరపాల సంస్థ ఆవరణలో స్వాతంత్ర సమరయో ధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డితో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో మహోద్యమం నడిపించి, ఆదివాసీల హక్కులు, దేశ స్వాతంత్ర్యం కోసం అల్లూరి వీరోచిత పోరాటం చేశారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని నేటి తరం యువత ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి పని చేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్ ,అభూ సాలెహ, లాలూ,ఇషాక్,ఈఈ నరసింహులు, డిఈలు సత్యనారాయణ, ద్రాక్షాయని, సుబ్బయ్య, వైసీపీ నాయకులు కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి,దాదా ఖలందర్,ఏఈలుసాయినాథ్ బాబు,ఉమా మహేశ్వరి,విజయ్ లతో పాటు నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయుర్వేద ఉత్పత్తుల సేవా కేంద్రంపై విజిలెన్స్ దాడులు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని రాఘవేంద్ర కాలనీలో విజిలెన్స్ దాడులు చేసి పలువురుపై కేసుల నమోదు చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ఆయుర్వేద ఉత్పత్తుల ప్రకటనల సేవా కేంద్రం పై ఆకస్మిక తనిఖీలు అనంతపురము జిల్లా రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ ఆఫీసర్ అయిన Y.B.P.T.A ప్రసాద్ కి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు అధికారులు , ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులతో కూడిన సంయుక్త బృందం, అనంతపురంలోని ఎ.నారాయణపురం పంచాయతీలోని రాఘవేంద్ర కాలనీ సమీపంలోని 35-132-4పై ఆకస్మిక దాడి నిర్వహించడమైనది. ఈ దాడిలో ఆయుర్వేద ఉత్పత్తిలి గురించి సోషల్ మీడియా/ఇంటర్నెట్ ద్వారా ప్రజలకు లైంగిక శక్తిని పెంచడం, చక్కెర వ్యాధి నియంత్రణ జరుగుతాయి అని ప్రజలను తప్పుదారి పట్టించే ప్రకటనలు చేసి, ప్రకటనలకు స్పందిస్తూ కాల్ చేసే వినియోగదారుల నుండి ఆర్డర్లు తీసుకొని, వారి వివరాలు నెల్లూరుకు చెందిన భరత్ ఏ ఆలకుంట భరత్ కుమార్‌కు ఉత్పత్తుల డెలివరీ కోసం పంపుతున్నారు. ఈ దాడి సమయంలో అక్కడ 6 మంది మహిళలు 2 మంది పురుషులు కస్టమర్ల నుండి ఆన్‌లైన్ ద్వారా ఆర్డర్లు తీసుకుంటున్నారు. కొనుగోలుదారుల పేర్లు, కాంటాక్ట్ నంబర్లు, మొత్తం, సేకరించిన మొత్తం కొనుగోలుదారుడి జిల్లా పేరు ఉన్న కొన్ని తప్పిపోయిన కాగితాలు, కొన్ని కాగితాలు వాట్సాప్ చాట్‌లను స్వాధీనం చేసుకుని, డ్రగ్స్ , మ్యాజిక్ రెమెడీస్ (అభ్యంతర ప్రకటన) చట్టం, 1954 ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఆయుర్వేద వైద్యులకు అప్పగించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ శ్రీనివాసులు, ఆయుర్వేద డాక్టర్లు . కే. మాధవి, కే. యస్. రామ కుమార్, రఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు



# వెబ్ ల్యాండ్ సమస్యలకు సంబంధించి పరిష్కారం చూపుతాం : డీఆర్వో

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : వెబ్ ల్యాండ్‌కు సంబంధించి సత్వరమే పరిష్కారం చూపేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని అనంతపురం జిల్లా డిఆర్ఓ మలోల తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జిల్లాలో మొత్తం 36 వేల ఎకరాలు ఫ్రీ హోల్డ్ లో ఉన్నాయని ఆయన తెలిపారు. అందులో 100 ఎకరాలకు పైగా రిజిస్ట్రేషన్ అయ్యాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 8 తహసిల్దార్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయా పోస్టులలో డిప్యూటీ తహసిల్దారులను నియమించడం జరిగిందని తెలిపారు. వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ కు సంబంధించి 1050 సమస్యలు పరిష్కారం జరిగిందని తెలిపారు. వెబ్ ల్యాండ్ అంశానికి సంబంధించి ప్రజలలో పూర్తిగా అవగాహన పెరిగిందని తెలిపారు. సమస్యలపై ఉన్నతాధికారులకు వారే స్వయంగా ఫిర్యాదులు చేస్తున్నారని తెలిపారు. వెబ్ ల్యాండ్ అంశానికి సంబంధించి ప్రజలలో ఉన్న అవగాహన నేపథ్యంలో ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తమ పరిధిలో ఉన్న వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. వివిధ అంశాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# ప్రజల చెంతకే కూటమి ప్రభుత్వం



**-గ్రామాల అభివృద్ధి టిడిపి ప్రభుత్వం తోనే సాధ్యం...**
**టిడిపి యువ నాయకుడు మారుతి ప్రసాద్**

**రామగిరి మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అమలు చేసింది. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మరియు ప్రియతమ నేత రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా 238 బూత్ లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం తరపున వారికి అందిన సంక్షేమ పథకాలను గూర్చి తెలియపరచి మరియు భవిష్యత్తు లో తెలుగుదేశం పార్టీ తరఫున వారికి అందించే సంక్షేమ పథకాల గురించి చెప్పి మరియు వారికి కావలసినటువంటి అవసరాలను తెలుసుకొని వాటిని నమోదు చేసుకున్నారు. గ్రామ అభివృద్ధికి సంబంధించినటువంటి అవసరాలను ,సమస్యలను పరిటాల సునీతమ్మ దృష్టికి తీసుకు వెళ్లి ఖచ్చితంగా పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకుడు మారుతి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆనతి కాలంలోనే గ్రామాలకు రోడ్లు , తాగునీటి సౌకర్యాన్ని కల్పించి గ్రామాల అభివృద్ధికి బాట వేస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. త్వరలో మహిళలందరికీ కూడా ఉచిత ఆర్టీసీ ప్రయాణాన్ని అందించబోతోంది అని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు స్టోర్ డీలర్లు ఆనంద్, రఘురాములు, అగ్రహారం సూరి, బోయ రవి, కురవ రవి, మాజీ ఎంపిటిసి అభ్యర్థి శ్రీ రాములు భార్య నాగరత్నమ్మ, చిన్న ముత్యాలప్ప , గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్మశాన వాటికలకు సరిహద్దులు, రస్తాలు ఏర్పాటు చేయాలి



**గార్లదిన్నె మేజర్ న్యూస్** మండలములోని 18 గ్రామ పంచాయితీలు పరిధిలోని ఎస్సీ కాలనీలకి సంబంధించిన స్మశాన వాటికలకు సరిహద్దులు మరియు స్మశానలకు వెళ్లే రస్తాలు ఏర్పాటు చేయాలని మండల తహాసిల్దారు బండారు ఈరమ్మ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సభ్యులు కుల్లాయప్ప తాసిల్దార్ తో మాట్లడుతూ ప్రస్తుతం భూమి విలువలు పెరగడం తో కొంతమంది భూ కబ్జాదారులు గ్రామాలలో స్మశాన వాటికలు వదలకుండా వాటిని ఆక్రమించుకుంటున్నారు, మా దృష్టికి వచ్చిన కొన్ని గ్రామాలు గార్లదిన్నె ,ముంటిమడుగు, బూదేడు, తలగాసపల్లి,గ్రామాలలో స్మశాన వాటికలు హద్దులు, రస్తాలు, ఇబ్బందికరంగా ఉన్నాయి, స్మశానవాటికలు లేని గ్రామాలలో ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని, ఉన్న స్మశానాలకు సరిహద్దులు ,రస్తాలు ,ఏర్పాటు చేయాలని విన్నవించడం జరిగింది. పై విషయంపై తహసిల్దార్ ఈరమ్మ స్పందిస్తూ ఏ గ్రామాల్లో స్మశానవాటికలు ఇబ్బందికరంగా ఉన్నాయో వాటికి రస్తాలు ఏర్పాటు చేసి, సరిహద్దులు,గుర్తించి స్మశానాలు ఆక్రమణకు గురికాకుండా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు కొట్టాల రామాంజనేయులు, మండల దళిత నాయకులు బుదేడు రామాంజనేయులు, కనుమపల్లి నాగేంద్ర, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- ఏఐటియుసి డిమాండ్**

**హిందూపురం మేజర్ న్యూస్:-** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈ నెల మూడో తేదీ నుండి 15వ తేదీ వరకు దశల వారి ఆందోళన కార్యక్రమాలుకు రాష్ట్ర సమితి పిలుపు ఇచ్చిందని, 15వ తేదీ చలో విజయవాడ కార్యక్రమం ను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రధాన డిమాండ్లుగా మున్సిపల్ రంగంలో ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు, పార్కు కూలీలకు, ఆఫీస్ సిబ్బందికి, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి కేటగిరీల వారీగా 21000 నుండి 24 వేల రూపాయల వేతనాలు జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, రిటైర్డ్ అయిన అదేవిధంగా చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబంలోనే ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఏడు నెలల నుండి పెండింగ్లో ఉన్న గొల్లపల్లి వాటర్ వర్కర్స్ జీతాలు చెల్లించాలని, ఈఎస్ఐ,పిఎఫ్ చెల్లించి ఆప్కాస్ విధానంలోకి గొల్లపల్లి వాటర్ వర్కర్స్ ను తీసుకురావాలని, స్కూల్ స్వీపర్లకు మరియు వాచ్మెన్ లకు కనీస వేతనం 21000 అమలు చేయాలని తదితరు డిమాండ్లతో కమిషనర్ గారికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నరేష్, సుబ్రహ్మణ్యం,గిరి, మారుతి,నందీష్, శివ శంకర్, ఐరన్, గొల్లపల్లి వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమేష్, అభిషేక్ పాల్గొన్నారు.




# ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల ధర్నా



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరిం చాలంటూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్మవరం ఆర్టీసీ డిపో ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియర్ రాష్ట్ర కార్యదర్శి కేబీనాగార్జునరెడ్డి మాట్లాడుతూ... ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని శుక్ర, శనివారాలు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సీఎం వద్ద ఉన్న పదోన్నతుల పైలు వెంటనే అనుమతులు ఇవ్వాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సొంతంగా ప్రభుత్వ సహాయసహకారాలతో కొనుగోలు చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వం ద్వారా ఇవ్వాల్సిన పెండింగ్ డీఏ బకాలు ఎలు, 11వ పీఆర్సీ, అరియర్స్, 24 నెలల బకాయిలను వెంటనే ఆర్టీసీ ఉద్యోగులకు చెల్లించాలని, 12వ పీఆర్ సీ కమీషన్ ను నియమించి ఎన్నికల ముందు ఇచ్చినహామీ మేరకు ఐఆర్ ప్రకటించాలని డిమాండ్చేశారు. రిటైర్డ్ అయిన ఆర్టీసీ ఉద్యోగులకు గ్రాట్యూటీ, టెర్మినల్ ఎన్క్యాష్మెంట్లు ప్రభుత్వం చెల్లించేఆలా చర్యలు తీసుకోవాలని,డబుల్ డ్యూటీ చేస్తున్న ఉద్యోగులకు డీడీ అమోంట్ పెంచాలని,2019 సర్కులర్ అమలుచేయాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరిం చాలన్నారు. ఈ ధర్నాలో ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శిముస్తాఫా, రీజనల్ జాయింట్ కార్యదర్శి బి.నరసింహులు, రీజనల్ ప్రచార కార్యదర్శి ఆదినారాయణ, టీఐ-3 పెద్దక్క, జోనల్ కమిటి మెంబర్ అరుణమ్మ, గ్యారేజ్ కార్యదర్శి మల్లికార్జున, సిస్టం సూపర్వైజర్ సుధాకర్, బీసీ వెల్ఫేర్ అసోషియేషన్ నాయకులు లక్ష్మన్న, ఉద్యోగులు బాబు, చింతారామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరీ దేవి అలంకరణలో పెద్దమ్మతల్లి

**- బుగ్గ వంశస్థులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాలే వీధిలో వెలిసిన శ్రీ పెద్దమ్మ తల్లికి ఆషాడమాసం వారాహి నవరాత్రుల సందర్భంగా అర్చకులు వివిధ కాయగూరలతో కూడినటువంటి వాటిని శాఖంబరి అలంకరణలో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమం బుగ్గ వంశస్థులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. తదుపరి మహిళలు లలిత సహస్రనామం పారాయణం చేశారు. ఈ శాఖంబరి అలంకరణ దర్శించడానికి మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

# రాచానుపల్లి గ్రామపంచాయతీలో కేంద్ర బృందం తనిఖీలు




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామపంచాయతీలో కేంద్ర తనిఖీ బృందం శుక్రవారం పర్యటించింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ భవనలైన గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాలు, ఆరోగ్యం కేంద్రాలు, మరుగుదొడ్లు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం, ప్రతి ఇంటి నుండీ తడి చెత్త ,పొడి చెత్త సేకరణను తనిఖీ చేసి సంబంధిత సిబ్బందిని వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ సి సౌజన్య, ఎంపిడి ఓ మాధవి, డిప్యూటీ యంపిడిఓ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎ. ఇ సునీత, పంచాయతీ కార్యదర్శి, మహమ్మద్ రఫీ, సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం




**చిలమత్తూరు, మేజర్ న్యూస్** చిలమత్తూరు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇటీవల 22 మంది ఉపాధ్యాయులు బదిలీ కాగా శుక్రవారం వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. వీరి స్థానంలో కొత్తగా నియమితులైన 17 మంది నూతన ఉపాధ్యాయులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం బదిలీపై వెళ్తున్న గణిత ఉపాధ్యాయురాలు, పాఠశాల పూర్వ విద్యార్థిని అరుణ శ్రీ గారు 10,000 రూపా యలు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు పద్మ 2000 రూపాయలు పాఠశాల అభివృద్ధికి విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు శశికళ, పూర్వ ప్రధానోపాధ్యాయులు వివేకానంద మూర్తి, బదిలీ ఉపాధ్యాయులు రాఘవేంద్ర, రత్నమయ్య, పెద్దారెడ్డి, శ్రీనివాస ప్రసాద్,ఉమా మహేశ్, అనిల్, ఎర్రిస్వామి, ముని స్వామి,సీతారామయ్య, శంకర్ నాయక్, జగదీష్, సుధ,అనిత, ప్రభావతి, లక్ష్మీదేవి, నూతన ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, పాఠశాల కమిటీ చైర్మన్ జగదీష్ పాల్గొన్నారు.



## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

### ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ గళమెత్తిన విద్యార్థి లోకం

### తహసీల్దార్ కార్యాలయం ఎదుట కూరగాయలు అమ్ముతూ ఏఐఎస్ఎఫ్ వినూత్న నిరసన

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** సుపరిపాలన.. తొలి అడుగు పేరుతో సంబరాలు కాదు విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించిన రూ.2 వేల కోట్లు ఏమయ్యాయని, పెండింగులో ఉన్న రూ.6,400 కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థి లోకం గళమెత్తింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళాయి స్వామి ఆధ్వరంలో విద్యార్థులు కూరగాయలు అమ్ముతూ వినూత్న పద్దతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ యువగళం యాత్రలో మంత్రి నారాలోకేష్ ఇచ్చిన 77 నెంబర్ జీఓను రద్దు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల వేళలను పాతపద్ధతుల్లోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ చదువులు పూర్తి చేసిన విద్యార్థులు సర్టిఫికెట్లు అందక, ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే ఈనెల 11వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఛలో కలెక్టరేట్ కార్యక్రమం ద్వారా మహాధర్నాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, జిల్లా సహాయ కార్యాదర్శి వెంకట్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు శశి, ఉపాధ్యక్షులు తరుణ్, పట్టణ నాయకులు మున్నా నవీన్, సచిన్ నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆలూరు సాంబశివారెడ్డి నియామకం

### జగనన్నకు కృతజ్ఞతలు తెలిపిన ఆలూరు



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, అనంతపురం జిల్లాకు చెందిన పార్టీ ఎన్ఆర్ఐ వింగ్ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డిని పార్టీ "రాష్ట్ర ప్రధాన కార్యదర్శి"గా నియమించారు. కూటమి ప్రభుత్వం దాఖలు చేసిన అక్రమ కేసు కారణంగా, పార్టీ అనుబంధ విభాగాల ఇన్ఛార్జ్ డా. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అందుబాటులో లేరు. ఆయన తిరిగి వచ్చే వరకు, ఆలూరు సాంబశివారెడ్డి తాత్కాలికంగా పార్టీ అనుబంధ విభాగాల వ్యవహారాలను పర్యవేక్షిస్తారని పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి ఆలూరు సాంబశివారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి అండగా ఉంటూ, పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. అలాగే, పార్టీ అనుబంధ విభాగాల వ్యవహారాలను జగనన్న సూచనల మేరకు పర్యవేక్షిస్తానని స్పష్టం చేశారు.

# పి 4 విధానం అమలుకు కృషి చేద్దాం

### రాయదుర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళదాం

### విజన్ ప్రణాళిక సమావేశంలో ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు మస్తిష్కం లో నుండి ఉద్భవించిన విజన్ 2047 ప్రణాళిక ను సార్థకం చేయడానికి పీ 4 విధానం అమలుకు కృషి చేసి, రాయదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పథంలో నడిపించడానికి అధికారులు తమవంతుగా పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. మండలపరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీడీఓ కొండన్న అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన నియోజక వర్గ విజన్ ప్రణాళిక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరపునే కాకుండా ఇళ్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించడం, పేద విద్యార్థులకు ఉన్నత విద్యనభ్యసించేలా సహకారం అందించడం, వివిధ రంగాల్లో నైపుణ్యం ప్రదర్శించే వారికి మరియు వ్యవసాయ, ఉద్యానవన రంగాలతో పాటు టూరిజం అభివృద్ధికి సహకారం అందించే దాతలను సమకూర్చడమే పీ4 విధానం అని తెలిపారు. తద్వారా ఆర్థిక అసమానతలు తొలిగి, సమసమాజ స్థాపన సాధ్య పడుతుందన్నారు. దీనిని అమలు చేయాలంటే నియోజకవర్గ స్థాయి నుండి గ్రామస్థాయిలోని సచివాలయ సిబ్బంది వరకు అన్ని శాఖల అధికారులు అత్యంత శ్రద్ధతో, బాధ్యతగా, ప్రణాళిక బద్ధంగా పనిచేస్తేనే విజయవంతం కాగలుగుతామని తెలిపారు. ఈ ప్రణాళికలో భాగంగానే 2027 మరియు 2029 నాటికి విడివిడిగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వం చేసిన భూసర్వే ఈ క్రాప్ బుకింగ్, హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ లో జరిగిన తప్పిదాల వల్ల అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని "సుపరిపాలన – తొలి అడుగు " ద్వారా ఇంటింటికి వెళ్లిన కార్యక్రమంలో నా దృష్టికి వచ్చిందనారు. ఈ తప్పిదాలను సరిదిద్దించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించినట్లు తెలిపారు. ఈ సమస్యలు కూడా త్వరలోనే పరిష్కారం కాబడతాయని ఆయన భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి సచివాలయాలు వేదికలు కావాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించలేక పోతే ప్రజలు నష్టపోతారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం లబ్ది చేకూరాలని ప్రయత్నిస్తుంటే, చిన్నపాటి సమస్యలతో అర్హులు పథకాలు అందుకోలేక పోతున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందితే వారికి ఆర్థిక పరమైన భరోసా కలుగుతుందన్నారు. తద్వారా ప్రజల సంతోషంగా ఉంటారని, వారి సంతోషం మనం స్వీకరిస్తే ఆ ఆత్మసంతృప్తి ఎన్నివేల కోట్ల డబ్బులిచ్చినా సరితూగదన్నారు. పీ4 (పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్ షిప్) విధానం అమలు చేస్తే ప్రజల అవసరాలను తీర్చి, రాష్ట్రంతో పాటు రాయదుర్గం నియోజకవర్గం ముందుండాలంటే మీరంతా సహకారం అందించాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉండాల హనుమంతరెడ్డి, మండల కన్వీనర్ హనుమంతు, ఐసీడీఎస్ సీడీపీఓ లీలా పద్మావతి, మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, ఐదు మండలాల తహసీల్దార్లు నాగరాజు, రజాక్ వలి, శ్రీనివాసులు, మునివేలు, సాకే బ్రహ్మయ్య, ఎంపీడీఓలు రామకృష్ణ, దాసా నాయక్, విజయభాస్కర్, విజయసింహారెడ్డి తో పాటు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.

# ప్రత్యేక హెూదా కోసం ఉద్యమించాలి..

### మరుగునపడిన అంశమే.. కానీ మరచిన అంశం కాదు

### ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు పోరాడాలి..

### కేసుల వల్ల జగన్, చంద్రబాబు మోదీకి భయపడుతున్నారు..

### ఆల్ఇండియా జైహింద్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దశరథ రామిరెడ్డి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర విభజన తర్వాత కేంద్రం ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హెూదా సాధించుకోలేకపోయామని ఆల్ఇండియా జైహింద్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దశరథ రామిరెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక హెూదా కోసం ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శుక్రవారం నగరంలోని ప్రెస్క్లబ్లో ఆల్ఇండియా జైహింద్ పార్టీ, సమాజ్వాదీ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా' అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన తర్వాత కేంద్రం ఇచ్చిన హామీల్లో ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ పదేళ్లు ఉంటుందన్నారు. కానీ ప్రస్తుతం ఏపీకి ఎలాంటి రాజధాని లేదన్నారు. అలాగే ఏపీకి ప్రత్యేక హెూదా ఇస్తామని చెప్పారన్నారు. దీన్ని కూడా సాధించుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నామన్నారు. విభజన చట్టం హామీలన్నీ తుంగలో తొక్కారన్నారు. విశాఖ రైల్వేజోన్, అనకాపల్లిలో హైడ్రోజన్ ప్లాంట్ తప్ప మరేవీ మంజూరు కాలేదన్నారు. అప్పటి ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి మొదట్లో ప్రత్యేక హెూదా కావాలని కేంద్రాన్ని కోరుతూ దీక్షలు చేశారన్నారు. కానీ తర్వాత ప్రత్యేక హెూదా ఊసే లేదన్నారు. ఇరువురు ఈ విషయంలో సమాన దోషులన్నారు. వారు ఎదుర్కొంటున్న కేసులను చూసి మోడీకి భయపడుతున్నారన్నారు. ప్రత్యేక హెూదా అడగలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారన్నారు. మన ముఖ్యమంత్రులు స్వీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర విశాల ప్రయోజనాలను త్యాగం చేస్తున్నారన్నారు. ప్రత్యేక హెూదా మరుగున పడిన అంశమే.. కానీ, మరచిన అంశం కాదన్నారు. ప్రజల్లో నివురుకప్పిన నిప్పులా బాగా నాటుకున్న సెంటిమెంట్గా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన ప్రతిపక్షం చేయలేని ఈ అంశాన్ని ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యక్ష కార్యాచరణ ఏమిటంటే.. పాఠశాలలు మూయించాలని, ప్రజాప్రతినిధులను ఘెరావ్ చేయాలని, ప్రభుత్వ కార్యాలయాలు మూయించాలని, ఎక్కడ వాహనాలు అక్కడ తిరగనివ్వరాదని, సకల జనుల సమ్మె, నిరాహార దీక్షలు, ధర్నాలు, కనీసం మార్చ్ నిర్వహించాలని, వెంటనే శాసనసభ సమావేశమై ప్రత్యేక హెూదా తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపించాలన్నారు. సమావేశంలో నాయకులు కేవీ రమణ, ఆకుతోటపల్లి నారాయణరెడ్డి, ఆర్పీఎస్ఎస్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుందాం

### ఏబీవీపీ ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విప్లవ వీరుడు, అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు ధైర్యాన్ని, త్యాగ నిరతిని, పోరాటపటిమును స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుదామని ఏబీవీపీ ఉరవకొండ బాగ్ కన్వీనర్ నిఖిల్ తేజ్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏబీవీపీ అనంతపురం జిల్లా కన్వీనర్ శివరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాగ్ కన్వీనర్ నిఖిల్ తేజ్, శివరాజ్ మాట్లాడుతూ సాయిధ పోరాటం ద్వారానే స్వాతంత్రం వస్తోందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరి అని కీర్తించారు. కేవలం 27 ఏళ్ల వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులైన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీకొన్నాడని కొనియాడారు. తెల్లవారి బానిస సంకెళ్ళకు వ్యతిరేకంగా మొదట పోరాటం చేసిన వీరుడు, అగ్గిపిడుగు సీతారామరాజు అని తెలిపారు. మన్యం ప్రాంతంలో గిరిజనులను సమీకరించి బ్రిటిష్ ప్రభుత్వం పై తిరుగుబాటు చేసిన విప్లవ వీరుడి పోరాట పటిమ బావి తరాలకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు బాబు, సలీం, కృష్ణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దేశం మంచిదే... స్పష్టత ఏది!?






- నిరుపేదలను దత్తత దిశగా దగ్గుబాటి ఫౌండేషన్
- ఎమ్మెల్యే తొలి అడుగులో 25 కుటుంబాలను ఆదుకుంటున్నట్లు ప్రకటన
- వేల కుటుంబాలే లక్ష్యంగా అధికారులకు బాధ్యతలు
- వ్యాపార పారిశ్రామిక సంస్థలు భాగస్వామ్యం కావాలని పిలుపు
- ఉత్సాహంగా పలు సూచనలు సలహాలు ఇచ్చిన అధికారులు

**అనంతపురం, మేజర్ న్యూస్:** అనంతపురం నగరపాలక సంస్థలో శుక్రవారం నగర పాలక కమిషనర్ బాలస్వామి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర 2047 అనంతపురం అర్బన్ అభివృద్ధికీ సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హాజరై తొలిత సంబంధిత అధికారులు ప్రదర్శించిన ప్రాజెక్టు ప్రజెంటేషన్ తిలకించారు. అనంతరం అర్బన్ పరిధిలో ఏ రంగంలో ఎంత మేరకు అభివృద్ధి చెందుతున్నాము, జనాభా అనుగుణంగా వెనుకబడిన ప్రాంతాలు వాటి అభివృద్ధి తదితర అంశాలను ఓపికగా విన్నారు. అనంతరం 2.0 అమృత్ స్కీమ్ కు సంబంధించి అధికారులు కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరిగే విషయంపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని పోగా శిల్పారామం అభివృద్ధికి రూ, 10 కోట్లు ఎస్టిమేషన్ వేయించామని, జేఎన్టీయూ వద్ద ఐటి పార్క్ హ్యాపీ హెల్త్ వెల్త్ కు సంబంధించినది, కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ పార్కుకు కేంద్ర ప్రభుత్వాన్ని భాగస్వామ్యం చేస్తూ మరో 10 కోట్లు ప్రభుత్వం నుండి తెప్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇలా అనంత అభివృద్ధి కార్యక్రమాలతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం ఉద్దేశం పరిగణలోకి తీసుకొని పేదరిక నిర్మూలనకు, పేదలను ఆదుకునేందుకు మరో అడుగు ముందుకు వేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఏ ప్రాతిపదికన పేదలను దత్తత తీసుకుంటారు, ఎమ్మెల్యే విజ్ఞతను రియల్ ఎస్టేట్ వ్యాపారులు, షాపింగ్ మాల్స్, జువెలరీ షాపులు ఏ విధంగా స్వాగతిస్తారు. అసలు ఎమ్మెల్యే ప్రకటించిన ఈ మంచి ఉద్దేశం తొలి అడుగులు ఏ విధంగా ఉంటాయి అన్నది స్పష్టత లేదు. మరో పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేసి నిరుపేదలను దగ్గుబాటి ఫౌండేషన్ ఏ విధంగా దత్తత తీసుకుంటుంది, మిగిలిన పారిశ్రామిక ప్రముఖులను ఏ విధంగా భాగస్వామ్యం చేస్తుంది అన్నది స్పష్టంగా తెలియజేయాలని పలువురు కోరుతున్నారు.

## శాకాంబరి మాతగా దర్శనమిచ్చిన కొల్హాపూర్ మహాలక్ష్మి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం హెచ్ఎల్సీ కాలనీ వద్ద కొలువైన శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు శుక్రవారం శాకాంబరి మాతగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. శుక్రవారం సాయంత్రం లలిత సహస్ర నామం గావించిన తర్వాత భజన పల్లకి సేవ కుంకుమార్చన మహా మంగళ హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు విజయకుమార్ తీర్థప్రసాదాలను వినియోగించారు. ప్రసాద దాతలు కుమారి వి గహన, ఆమె తండ్రి మల్లికార్జున రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## డిమాండ్ల పరిష్కారాన్ని కోరుతూ పీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ గేట్ మీటింగ్

### ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధుల నిర్వహణ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాష్ట్రకమిటీ పిలుపుమేరకు ఏపీఎస్ ఆర్టీసీలో పరిష్కారం కాని సమస్యల పరిష్కారం కోసం రాయదుర్గం డిపో ఏపీ పీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగులు శుక్రవారం ఎర్రబ్యాడ్జీలతో డిపో ముందు గీట్ మీటింగ్ నిర్వహించారు. యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ఎస్ వలి, డిపో సెక్రెటరీ రామలింగ ఆధ్వర్యంలో వై.శ్రీరాములు అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్ లో ముఖ్యంగా ఆగిపోయిన ప్రమోషన్లు పునరుద్ధరించాలని, పెండింగ్ బకాయిలు ఇవ్వాలని, ఎలెక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ యాజమాన్యమే స్వయంగా కొనాలని, పెండింగ్ డిఏలను చెల్లించాలని, డబుల్ డ్యూటి అమౌంట్ ను పెంచాలనే తదితర 7 సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో యూనియన్ డిపో నాయకులు తిప్పారెడ్డి, అరుణ్, మనోహర్, వెంకోజీ, బాబా, ఎర్రిస్వామి, ప్రహ్లాద, గ్యారేజ్ నాయకులు సిద్ధన్న లతీఫ్ రెడ్డి, ఆదినారాయణ తో పాటు ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బదలీ ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలి..

### ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ వినతి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఇటీవల రీఅపోర్షన్ మెంట్ కింద బదిలీ పొందిన వందలాది మంది ఉపాధ్యాయులు పొజిషన్ ఐడీలు లేక జీతాల సమస్యని ఎదుర్కొంటున్నారు కావున వెంటనే పొజిషన్ ఐడీలో క్రియేట్ చేసి వారి జూన్ నెల జీతాలు అందేలా చర్యలు చేపట్టాలని ఏపీటీఎఫ్ నాయకులు కోరారు. శుక్రవారం విద్యాశాఖ ఏడి శ్రీనివాసులు ను కలిసి వినతిపత్రం సమర్పించారు. విద్యా శక్తి పేరుతో ఉన్నత పాఠశాలల సమయాన్ని జూన్ మాసం నుండి పొడిగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని అనేక మంది ఉపాధ్యాయులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పదో తరగతికి కావాలంటే పరీక్షలకు ముందు సన్నాహక కార్యక్రమాన్ని నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నారు .కానీ ఇప్పటి నుండే సాయంత్రం ఐదు గంటల దాకా పాఠశాలలోనే ఉండాలి అంటే అటు ఉపాధ్యాయులకు ఇటు విద్యార్థులకు అనేక సమస్యలు తలెత్తుతాయని మా దృష్టికి తీసుకురావడం జరిగింది. కావున ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులచే మాత్రమే ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఇది అందరికీ తప్పనిసరి చేయకూడదని విజ్ఞప్తి చేశారు.
అదేవిధంగా మొహరం నాడు జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులకు, పిల్లలకు మొహరం పండుగ ఆప్షనల్ హాలిడేను సద్వినియోగం చేసుకొని అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాశాఖ అధికారి కార్యాలయం ఏడి శ్రీనివాసులు కి పలు సమస్యలను క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప నాయకులు పుల్లయ్య చిదంబరయ్య తిప్పే స్వామి రామ్మూర్తి మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని నాయక్ నగర్ లో గల సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాల సమర్పించి ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అఖిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. భారతమాత ద్రాస్య ఆయన పర్సనల్ సంకెళ్లను తెంచడం కోసం అతి చిన్న వయస్సులోనే ప్రాణాలు అర్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అల్లూరు చేతిలో ఉన్నటువంటి విల్లుతో భారతదేశ పౌరుషాన్ని బ్రిటిష్ అధికారులకు రుచి చూపించిన వ్యక్తి అని తెలిపారు. ప్రతి ఒక్క వ్యక్తి అవసరమైనప్పుడు అల్లూరి సీతారామరాజు వలె తెగువ చూపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు దివాకర్ నాయక్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విజయ్,సుధీర్, హరి నాయక్,హేమంత్ నాయక్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ జేఎల్ఎంపై దాడి అమానుషం

### పోలీసులకు పిర్యాదు చేసిన ఉద్యోగి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** కరెంటు బిల్లు కట్టలేదని మే 16వ తేదీన డెమొస్టిక్ విద్యుత్ సర్వీస్ ను కట్ చేస్తావా.. ఎంత ధైర్యం నీకు అంటూ దౌర్జన్యం చేసి, విచక్షణా రహితంగా, కిందకు పడవేసి కాలితో, చేతితో, చెప్పుతో కొట్టిన ఘటన పట్టణంలోని గాంధీ స్కూల్ వెనుక, నాగలింగేశ్వర దేవాలయం వద్ద గురువారం చోటుచేసుకుంది. ఈ ఘటనపై విద్యుత్ శాఖ ఏఈ బాలచంద్ర బాధిత జెఎల్ఎం జనార్ధనతో కలిసి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆ ప్రాంతంలో సర్వీస్ నెంబర్ 4687 గల వ్యక్తితో కరెంటు బిల్లులు పాతబకాయిలు అడుగుతుండగా, అరవా సిద్దప్ప కుమారుడు అరవా నాగభూషణం జేఎల్ఎం వద్దకు వచ్చి దౌర్జన్యం చేసి, పచ్చి బూతులు తిడుతూ చితకబాదడం అమానుషమన్నారు. పాతబకాయిలు బకాయి బిల్లులు కట్టించడం, ప్రజలకు గుర్తు చేయడం, విద్యుత్ లైన్ లో ఏవైనా సమస్యలు వస్తే పరిష్కరించడం, బిల్లులు కట్టకపోతే విద్యుత్ లైన్ కట్ చేయడం జేఎల్ఎం, ఎల్ఎం ల బాధ్యత. అది సామాన్య ప్రజల ఇళ్లైనా, ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల ఇళ్లైనా విద్యుత్ శాఖ ఆదేశాలకనుగుణంగా ఉద్యోగులు విధులు నిర్వర్తించాలి. అందులో భాగంగానే కరెంటు బిల్లు కట్టలేదని విద్యుత్ సర్వీస్ ను కట్ చేశారు. ఆ కోపాన్ని మనసులో పెట్టుకుని గాంధి స్కూల్ వద్ద కనబడిన జేఎల్ఎంను విద్యుత్ శాఖలో ఉద్యోగం చేసి, రిటైర్డ్ అయిన అరవా సిద్దప్ప కుమారుడు అరవా నాగభూషణం మా జేఎల్ఎంను కొట్టడం జీర్ణించుకోలేమన్నారు. ఇలా దాడులు చేస్తే ఉద్యోగులు విధులు ఎలా నిర్వర్తిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, సీసీ ఫుటేజీ ఆధారంతో సహా పోలీసులకు పిర్యాదు చేసినట్లు ఏఈ తెలిపారు.

# నూతన కమిటీ ఎన్నిక

కదిరి రూరల్, మేజర్ న్యూస్ :పట్టణ స్థానిక సమాచార ప్రజా హక్కు చైతన్య వేదిక నూతన డివిజన్ కమిటీ ని శుక్రవారం ఎంపిక చేసినట్లు నూతన అధ్యక్షుడు శ్యాంకుమార్ తెలిపారు. ఈ కార్య క్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్, జిల్లా గౌరవాధ్యక్షులు జయ సాగర్ డివిజన్ గౌరవాధ్యక్షుడు జయరామిరెడ్డి లు హాజరైనట్లు వారు పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎంపిక చేశారని, అధ్యక్షుడిగా శ్యాం కుమార్, అధ్యక్షులుగా ఈశ్వరప్ప, ఝాన్సీ రాణి , ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ, రవికుమార్, కార్యదర్శులుగా సుబహాన్, షేక్ మహబూబ్ పీరా, సభ్యులుగా, బాలమని, రాజారెడ్డి, సాంబ శివమణి ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు వారు తెలిపారు. నూతన సభ్యులు ముఖ్య అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



మడకశిర మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా బుల్లసముద్రం గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమలో భాగంగా శుక్రవారం రోజు నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలను అందజేస్తూ సుపరిపాలన గురించి అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల కస్టర్,,కన్వీనర్,గుండుమల చంద్రప్ప,మండల కన్వీనర్,కళ్ళుమరి నాగరాజు,మాజీ కన్వీనర్, లక్ష్మీనారాయణ,మరియు కస్టర్ కన్వీనర్లు కోట్ల రంగెగౌడ్,మురళి బాబు,స్థానిక తెదేపా,మాజీ సర్పంచ్,జైపాల్,మాజీ డీలర్ నర్సేగౌడ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం నాయకుల తొలి అడుగు



అగలి మేజర్ న్యూస్ : అగలి మండలంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు టీటీడీ సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ఆదేశాల మేరకు సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం చురుకుగా సాగుతుంది.మండలంలో హల్లికేరా పంచాయతీలో 136 బూత్ లో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు ఏడాది పాలనాలో చేసిన సంక్షేమల పథకాలు గురించి వివరించారు. అదేవిధంగా మ దూడి గ్రామపంచాయతీలో 140 వ బూత్ లో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ నాయకులు వెళ్లి సంక్షేమ కరపత్రాలు పంపిణీ చేసారు. కొమరేపల్లి పంచాయతీలో 133వ బూత్ ఆలూడి పంచాయతీలో 146 బ్యాడిగెర పంచాయతీలో 144 హెచ్ది హేళ్ళి పంచాయతీలో 146 బూత్ ఇరిగేపల్లి పంచాయతీలో 152 లో ను అదేవిదంగా కోడిపల్లి పంచాయతీ లో ను తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు ఈ సంవత్సరంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ సమావేశంలో ఆగళి మండల జడ్పిటిసి ఉమేష్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిప్పే స్వామి క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుమారస్వామి తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షులు కేంచుయాదవ్, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్,మాజీ ఎంపీపీ బసవరాజు, నాయకులు రాజగోపాల్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు సిద్దేశ్ కుమార్‌కు ఘన సన్మానం

## – ప్రముఖ వాస్తు పండిత్ చందకచర్ల ధనుంజయస్వామి



మడకశిర, మేజర్ న్యూస్: అమరాపురం మండలం,తమ్మడేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కె.సిద్దేశ్ కుమార్ ఘన సన్మానం చేసినట్లు భూమానం దశ్రమం వ్యవస్థాపకులు,ప్రముఖ వాస్తు పండిత్ చందకచర్ల ధనుంజయ స్వామి తెలిపారు.ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ మడకశిర పట్టణం సమీపంలోని పెనుకొండ రోడ్డులో గల భూమానందశ్రమం ఆశ్రమంనకు శుక్రవారం విచ్చేసిన సీనియర్ జర్నలిస్టు సిద్దేశ్ కుమార్ కు శాలువాకప్పి,పూలమాల వేసి ఘనంగా సత్కరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయుడు సిద్దేశ్ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు జరిపించి,మహా మంగళ హారతి,తీర్థప్రసాదం స్వీకరించారు.నిత్యాన్నదానం కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం బుజించారు.ఈ కార్యక్రమంలో స్వామి శిష్య బృందం రవిచంద్ర,రామాంజినేయులు,వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు,ఉచిత వాస్తు సలహాలకు విచ్చేసిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చిల్లర రాజకీయాలు మానుకో..

## ఉషశ్రీ చరణ్‌కు మంత్రి సవిత హెచ్చరిక

- సోమందేపల్లి కేజీబీవీ హాస్టల్ ను మంత్రి సందర్శన - అస్వస్థతకు గురైన విద్యార్థినులకు పరామర్శ
- హాస్టల్ లోని అన్ని గదులనూ పరిశీలన- పరామర్శ పేరుతో వైసీపీ రాజకీయాలు చేయడంపై ఆగ్రహం
- వైసీపీ హయాంలో హాస్టళ్లను గాలికొదిలేశారు- కూటమి ప్రభుత్వం వసతి గృహాలకు ప్రాధాన్యమిస్తోంది...
- మరమ్మతులతో పాటు మౌలిక వసతుల కల్పిస్తోంది..-సీట్లు, టీటీడీ లెటర్లు అమ్ముకున్న చరిత్ర ఉషశ్రీ చరణ్ ది..
- పెనుకొండలో సొంత నిధులతో హాస్టల్ అభివృద్ధి - హాస్టళ్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..? మంత్రి సవిత సవాల్



పెనుకొండ/సోమందేపల్లి మేజర్ న్యూస్:ఎంతో ఉజ్వలమైన భవిష్యత్తు కలిగిన విద్యార్థులతో చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని వైసీపీ నాయకులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హితవు పలికారు. సోమందేపల్లి కేజీబీవీ హాస్టల్ చోటు చేసుకున్న బాధాకరమని, భవిష్యత్తు లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని స్పష్టంచేశారు. అస్వస్థతకు గురైన సోమందేపల్లిలోని కేజీబీవీ హాస్టల్ విద్యార్థినులను మంత్రి సవిత పరామర్శించారు. అనంతరం హాస్టల్ లోని తరగతి గదులను, విశ్రాంత గదులను, వంట గదిని, మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. కేజీబీవీ స్కూల్లో ఏడుగులు విద్యార్థులు గురువారం జ్వరంతో బాధపడ్డారని, వారికి వైద్యులు, ఏఎన్ఎం వైద్య సేవలందించారని తెలిపారు. అనంతరం మరికొందరు కూడా అస్వస్థతకు గురయ్యారన్నారు. ఇటీవలే విద్యా సంవత్సరం ప్రారంభమైందని, దీనివల్ల కొందరు విద్యార్థులు ఇంటిపై బెంగతో భోజనం చేయడం లేదన్నారు. అదే సమయంలో ఐరన్ ఫోలిక్ మాత్రలను విద్యార్థినులకు అందజేశారన్నారు. ఈ మాత్రల వల్ల కూడా చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వాటన్నింటి వల్ల విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని డీఎంహెచ్ వో కూడా తెలిపారని వెల్లడించారు. హాస్టల్ లో 232 మంది విద్యార్థినులు భోజనం చేయగా, కేవలం 17 మంది మాత్రమే అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ఇప్పుడంతా ఆరోగ్యంగా ఉన్నారని వెల్లడించారు. తాగునీటి శాంపిల్ ను పరీక్షల నిమిత్తం పంపించామన్నారు. విద్యార్థినులు అస్వస్థతకు గురికావడం బాధాకరమని, భవిష్యత్తులో మరోసారి ఇటువంటి ఘటనలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. ఇదే విషయం హాస్టల్ సిబ్బందికి కూడా స్పష్టం చేశామన్నారు.

### విద్యా వ్యవస్థను గాడిలో పెడుతున్నాం

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను గత పాలకులు గాలికొదిలేశారని, తమ ప్రభుత్వం గాడిలో పెడుతోందని మంత్రి సవిత మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడాది కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. హాస్టళ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేసిందన్నారు. డైట్ బిల్లులు చెల్లించామని, హాస్టళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

### పెనుకొండలో హాస్టళ్ల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

పెనుకొండలో బీసీ హాస్టళ్లకు మరమ్మతులు చేయించామని, మరో బీసీ హాస్టల్ భూమి పూజ చేశామని మంత్రి సవిత గుర్తు చేశారు. రూ.1.50 కోట్లతో గోరంట్లలో కేజీబీవీ హాస్టల్ నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. సోమందేపల్లిలో టైప్ 4 బాలిక వసతి గృహాన్ని రూ.50 లక్షలతో మరమ్మతులు చేశామన్నారు. ఏడాది కిందట ఇదే కేజీబీవీ హాస్టల్ కు వచ్చినప్పుడు తాగడానికి నీరు లేదని, కరెంటు లేదని, ఫ్యాన్లు లేవని అన్నారు. కనీస మౌలిక సదుపాయలు సైతం లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులుపడుతుండడాన్ని గమనించానని తెలిపారు. తక్షణమే హాస్టల్ మరమ్మతులకు నిధులిచ్చి అన్ని వసతులు కల్పించామన్నారు. రొద్దంలో రూ.20 కోట్లతో నూతన ఎంజేపీ స్కూల్ ను ప్రారంభించామన్నారు. పెనుకొండ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పక్కనున్న ఎంజేపీ స్కూల్ ను తన సొంత నిధులు రూ.50 లక్షలతో మరమ్మతులు చేయించానన్నారు. మరో నూతన ఎంజేపీ స్కూల్ ను కూడా పెనుకొండకు తీసుకొచ్చినట్లు తెలిపారు. సత్యసాయి జిల్లాలోని బీసీ హాస్టళ్ల మరమ్మతులకు రూ. 3 కోట్లు వెచ్చించామన్నారు. సాంఘిక, గిరిజన సంక్షేమ హాస్టళ్ల మరమ్మతుల కోసం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేశామన్నారు. పెనుకొండలో అన్ని సంక్షేమ హాస్టళ్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. తనతో సహా పలువురు ప్రజాప్రతినిధులు తరుచూ హాస్టళ్లను సందర్శిస్తున్నారన్నారు.

### విద్యార్థులతో చిల్లర రాజకీయాలు మానుకో...

వైసీపీ నాయకులకు శవ రాజకీయాలు, చిల్లర రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందని మంత్రి సవిత మండిపడ్డారు. సోమందేపల్లి కేజీబీవీ హాస్టల్ లో 70 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పిల్లలతోనూ చిల్లర రాజకీయాలు చేయడం సరికాదని మంత్రి హితవు పలికారు.

### సీట్లు, టీటీడీ లెటర్లు అమ్ముకున్న చరిత్ర నీది

'హాస్టళ్ల సీట్లు, తిరుమల లెటర్లు అమ్ముకున్న చరిత్ర నీది... ఈ విషయం కల్యాణదుర్గంలో ఏ చెట్టును అడిగినా... ఏ పుట్టను అడిగినా.. ఎవరిని అడిగినా చెబుతారు. మీ నాయకుడికి శవ రాజకీయాలు... నీకు చిల్లర రాజకీయాలు చేయడం అలవాటుగా మారిపోయింది' అని ఉషశ్రీ చరణ్ పై మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. కల్యాణదుర్గంలో ఎన్ని హాస్టళ్లు ఉన్నాయో నీకు తెలుసా... అయిదేళ్లలో ఏనాడయినా ఏ హాస్టల్ నైనా సందర్శించావా..? అని ప్రశ్నించారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి కల్యాణదుర్గం వచ్చిన సమయంలో ఓ దళిత బిడ్డను పొట్టన పెట్టుకున్న విషయం మరిచిపోయావా..? అని నిలదీశారు. ఆనాడు అంబులెన్స్ దారి ఇచ్చి ఉంటే ఆ దళిత బిడ్డ బతికి ఉండేదన్నారు. ఇటీవల జగన్ రెడ్డి వాహనం కింద దళితుడు పడి ప్రాణాలు కోల్పోతే.. ఈడ్చి పక్కన పడేశారన్నారు.

### హాస్టళ్ల అభివృద్ధిపై చర్చకు రా..

వైసీపీ నాయకులు మంచి సలహాలు సూచనలు ఇస్తే, స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి సవిత తెలిపారు. అంతేగాని విద్యార్థుల పేరుతో చిల్లర రాజకీయాలకు పాల్పడితే సహించేది లేదని మంత్రి సవిత హెచ్చరించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, సవితమ్మ అంటే ఏమిటో పెనుకొండతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. హాస్టళ్ల అభివృద్ధికి అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో ఏం చేశారు.. తమ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో తామేమి చేశామో చర్చకు సిద్ధమా..? అని ఉషశ్రీ చరణ్ కు మంత్రి సవిత సవాల్ విసిరారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## సేవారంగంలో డాక్టరేట్ పొందిన జయ నందన్ రెడ్డికి సన్మానం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : తన వంతు సామాజిక బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవలు అందించిన ఓ దినపత్రిక సత్యసాయి జిల్లా బ్యూరో ఇంచార్జ్ జయ నందన్ రెడ్డిని శుక్రవారం స్థానిక ఆర్డిటి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా పలు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయ నందన రెడ్డి పాత్రికేయునిగా తన ప్రస్థానం ప్రారంభించి తన అకుంఠిత దీక్షా దక్షితలతో జిల్లా బ్యూరో చీఫ్ గా పత్రికా రంగానికి సేవలందిస్తూ, తన వంతు సామాజిక బాధ్యతగా ప్రజలకు ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలను చేపట్టి గుర్తింపు పొందారని, ఆయన సేవలను గుర్తించిన తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ అందించడం అభినందనీయమన్నారు..పత్రికా రంగం తో పాటు సేవా రంగంలోనూ జయ నందన్ రెడ్డి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర కర్నూల్ ఎడిషన్ మేనేజర్ నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లావ్యాప్తంగా గల విశాలాంధ్ర విలేకరులు పాల్గొన్నారు.

## జెడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్‌ను సందర్శించిన పరీక్షల విభాగపు అసిస్టెంట్ కమిషనర్



పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పరీక్షల విభాగపు అసిస్టెంట్ కమీషనర్ లాజరు సందర్శించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులను చక్కగా చదువుకోవాలని, క్రమశిక్షణ కలిగి ఉన్నత రీతిలో ఉండాలని ప్రోత్సహించారు. ఉపాధ్యాయ బృందంతో సమావేశం జరిపి , విద్యా బోధన చక్కగా చేయాలని కోరారు. అదేవిధంగా ఓపెన్ స్కూల్ గురించి అవసరమైన వారికి తెలియ జేయలని, అందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించు కొనేలా చూడాలని తెలిపినారు.లాజరు గారికి ఉపాధ్యాయ బృందం సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు లక్ష్మీదేవి శేషాచలం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృపా సత్యరాజు పాల్గొన్నారు.

## ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సమావేశాలు జయప్రదం చేయండి

### - నియోజకవర్గ ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు వసీం బిగ్

మడకశిర మేజర్ న్యూస్:కడప జిల్లా శెట్టిగుంటలో ఈ నెల 13 తేదిన నిర్వహించే ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సమావేశాలు జయప్రదం చేయాలని ముస్లిం ఐక్యవేదిక నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 13 వ తేదిన వైఎస్ఆర్ కడప జిల్లా శెట్టిగుంట లో ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతాయన్నారు. ఈ సమావేశాలకు ముస్లిం మైనార్టీ ల సమస్యల పరిష్కారం కోసం చేసే పోరాటం యొక్క ప్రణాళికలను రూపొందిస్తామని ఆయన తెలియజేశారు. అదేవిధంగా ఈ యొక్క సమావేశాలకు రాష్ట్ర నలుమూలల నుండీ ముస్లిం మైనార్టీలు పాల్గొంటారన్నారు. కావున రాష్ట్ర నలుమూల ల నుండి ముస్లిం మైనార్టీలు పార్టీలకు అతీతంగా పాల్గొని ముస్లిం మైనార్టీల హక్కుల కోసం చేసే పోరాటం లో పాలు పంచుకోవాలని ఆయన ముస్లిం లకు పిలుపునిచ్చారు.



## ఒకరి స్వార్థం.. వందలాది రైతులకు శాపం

### - రస్తా లేక భూములు బీడులు అవుతున్నాయంటూ రైతుల ఆందోళన





ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : దశాబ్దాలుగా తమ వ్యవసాయ భూములల్లోకి వెళ్లడానికి వినియోగిస్తున్న రస్తా ను ఓ రైతు తన స్వార్థ ప్రయోజనాల కోసం అడ్డుకోవడంతో తమ సాగు భూములు బీడులుగా మారి తాము జీవనోపాధి కోల్పోయే పరిస్థితి నెలకొందని, తమకు న్యాయం చేయాలంటూ శుక్రవారం మండల పరిధిలోని నల్లచెర్లోపల్లికి చెందిన పలువురు రైతులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆందోళన చేపట్టారు. మండల పరిధిలోని నల్ల చెర్లోపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులకు గ్రామ తూర్పు భాగాన సుమారు 500 ఎకరాలకు పైగా సాగు భూములు ఉన్నాయన్నారు. దశాబ్దాలుగా తమ పొలాలకు రాకపోకలు సాగించే రస్తా ను ఓ రైతు తమ సొంత స్థలంలో ఉందంటూ అడ్డుకోవడంతో తమ పొలాలలోకి వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని, గత ఎనిమిది సంవత్సరాలు గా ఇదే పరిస్థితి నెలకొని ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. గత దశాబ్దాలుగా వినియోగిస్తున్న రస్తా వివాదంగా మారడంతో చుట్టుపక్కల రైతులకు చెందిన పొలాల ద్వారా తాత్కాలికంగా రాకపోకలు సాగిస్తున్నామని, ప్రస్తుతం ఆ రైతులు తమ పొలంలో రాకపోకలు సాగించడానికి నిరాకరించడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డామన్నారు. ప్రస్తుత పంట సాగు సమయంలో తాము నిత్యం ఘర్షణలకు గురి అవుతున్నామని, ఈ పరిస్థితి చేయి దాటకనే గతంలో తాము రాకపోకలు సాగిస్తున్న రస్తాను రైతు నుండి విడిపించి తాము వినియోగించు కొనేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తమకు చావే శరణమని వారు తాసిల్దార్ ఎదుట తమ ఆవేదన వ్యక్తం చేశారు. వందలాది మంది రైతులు వినియోగిస్తున్న రాస్తాను క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి తహసీల్దార్ నారాయణస్వామి, ఆర్ఐ భాస్కర్ రెడ్డి సిబ్బందితో కలిసి హుటాహుటిన నల్లచెర్లపల్లి గ్రామానికి తరలి వెళ్లారు. బాధిత రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అర్పిస్తామని ఈ సందర్భంగా తహసీల్దార్ నారాయణస్వామి తెలిపారు.

## పత్తి రైతులను తక్షణమే ఆదుకోండి

### -వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి. నాయకులు

మడకశిర మేజర్ న్యూస్: నియోజకవర్గం లోని రైతులు సాగు చేసిన విత్తన పత్తి కొనుగోలు చేస్తామని చెప్పిన కంపెనీలు కేవలం ఎకరాకు రెండు నుండి రెండున్నర క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని తెలియజేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని రైతులను ఆదుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు డిమాండ్ చేశారు.. స్థానిక పట్టణంలోని మడకశిర లో మండల వ్యవసాయ శాఖ అధికారి తిమ్మప్ప అదే విధంగా మండల తాసిల్దార్ కు శుక్రవారం వైఎస్ఆర్సిపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు ఐదువేల ఎకరాలలో పత్తిని రైతులు సాగు చేస్తున్నారని,ప్రస్తుతం కంపెనీలు వ్యవహరిస్తున్నా వైఖరి వలన రైతులు 200 కోట్ల రూపాయలు నష్టపోతున్నారని, రైతులకు పెట్టుబడే పంట పూర్తి అయ్యే సమయానికి దాదాపు 100 కోట్ల రూపాయలు అవుతుందని వారు పేర్కొన్నారు. కూలీల కూడా మెరుగైన కూలీతో 20 లక్షల పని దినాలు లభిస్తాయని వారికి కూడా ఇబ్బంది ఎదురవుతున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపి రైతుల పండించిన మొత్తం ఉత్పత్తిని కొనుగోలు చేయించాలన్నారు. గతంలో మాదిరిగా రైతులకు సాలర్ పెట్టుబడికి సహాయం అందించాలని డిమాండ్ చేశారు. కంపెనీలను అంగీకరించే చర్యలు తీసుకొని పక్షంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా నియోజకవర్గంలో ఉత్పత్తి అయ్యే విత్తనాలను కొనుగోలు చేసి రైతుల ఆదుకోవాలన్నారు.



ఇప్పటికే రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారని కొంతమంది రైతులు పంటలు కూడా తొలగిస్తున్నారని వారు ఆ వినతి పత్రంలో ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం గత సంవత్సరం తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్న కరువు మండలాలుగా ప్రకటించకుండా ఉదాసీన వైఖరి ప్రదర్శించి%శీ%దన్నారు. ఈ విషయంలో ఉదాసీన వైఖరి వీడి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఈ విషయంలో అసలు పట్టించుకోవడంలేదన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కలిగా విభాగం అధ్యక్షులు రంగే గౌడ్, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు గంగాధర్ గౌడ్, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు కురుబ శేషాద్రి, బూత్ కమిటీ విభాగ అధ్యక్షులు మల్లికార్జున గౌడ్, పత్తి రైతు నాయకులు జిల్లేడు గుంట మనోహర్ రెడ్డి, అక్కంపల్లి నాగభూషణ్ రెడ్డి, శంకర్ ఎంపీటీసీ నాగేంద్ర, నాయకులు పాల్గొన్నారు.

## బాలసముద్రం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మహేష్

తనకల్లు, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రసాద్ ఆదేశాల మేర కు శుక్రవారం మండల పరిధిలోని బాలస ముద్రం శివాలయం నందు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించి, నూతన అధ్యక్షులుగా మహేష్, ఉపాధ్యక్షులుగా పులికం టి నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు, కోశాధికారిగా మంజునాథ్ కమిటీ సభ్యులు రామానుజులు, ధనలక్ష్మి, జుబేదా, నారాయణరెడ్డి, మస్తాన్, రామాంజనేయులు ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన అధ్య క్షులు, ఉపాధ్యక్షులతో పాటు సభ్యులను దుశ్యాలువలు, పూలమాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవింద్, చంద్ర, సోంపురం నాగభూషణం, పీజీ మల్లికా ర్జున, మల్లెపూల రవి, మీ రాశి వేమ నారాయణ,వెంకట రమణ,



శంకరప్ప, వినోద్ నాయక్, వేణు, వేణుగోపాల్ నాయుడు పూజారి కిష్టన్న, శివ గణేష్, నాగార్జున, రెడ్డప్ప, ధనలక్ష్మి, మంజుల, కిషోర్ కుమార్ గౌడ్, రమణ, వెంకటేష్, గణేష్, మస్తాన్, నారాయణరెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కంది చిరు సంచుల పంపిణీ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని 21 రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం ఉచితంగా అందించే కంది చిరు సంచులను శుక్రవారం ప్రజా ప్రతినిధుల చేతులమీదుగా రైతులకు అందజేశారు. నూతన వంగడాల ను రైతులకు పరిచయం చేయడానికి, నూతన వంగడాలు నాణ్యత, దిగుబడి తదితరా లను పరిశీలించడానికి రైతులు వాటిని ప్రయోగాత్మకంగా సాగు చేయడానికి ప్రతి ఏటా ప్రభుత్వం నూతన వంగడాలు సిరు సంచులు పేరిట రైతులకు ఉచితంగా అందివ్వడం జరుగుతోంది. అందులో భాగంగా మండల రైతాంగానికి సుమారు 3000 సంచులు కంది చిరు సంచులను రైతులకు పంపిణీ చేశారు..ఎంపీపీ ఆదినారాయణ ఆధ్వర్యంలో జెకె పల్లి లోను, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కరణం ప్రభాకర్ ఆధ్వర్యంలో గుంజె పల్లి లోనూ, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ ఆధ్వర్యంలో స్థానిక పాత ఊరులోనూ కంది చిరు సంచులను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రైతాంగ సంక్షేమం అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగానే ఖరీఫ్ సీజన్కు అవసరమైన నాణ్యమైన విత్తన వేరుశనగ కాయలను సకాలంలో అందివ్వడం జరిగిందని, నూతన వంగడాలను రైతులకు పంపిణీ చేయడంలో భాగంగా కంది చిరు సంచులను ఉచితంగా అంది ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలలో వ్యవసాయ శాఖ కదిరి ఏ డి ఏ సత్యనారాయణ, మండల వ్యవసాయ శాఖ అధికారి రవీంద్ర, ఏఈఓ మనోహర్ నాయక్, కోట్ల బాబి, త్రిలోక్, సూర్య శేఖర్ రాజు, నారాయణ స్వామి, నందా, జొన్నల కొత్తపల్లి ఎంపీటీసీ తనుషా గోపాల్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, పలు కేంద్రాలలో స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

తలుపుల, మేజర్ న్యూస్ : మండలంలోని ఓబి ఆర్ కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం జూదం ఆడుతుండగా ఎస్ఐ నరసింహుడు, పోలీస్ సిబ్బంది దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 6 మందిని అదుపులోకి తీసుకొని 7270 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. పేకాటరాయుళ్ల పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. మండలం లో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలను ఎస్ఐ కోరారు.

## ఉపాధ్యాయులకు ఆత్మీయ ఆహ్వానం.. వీడ్కోలు సభ



పరిగి మేజర్ న్యూస్:శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం శాసనకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా తమ సేవలను అందించి ఇతర పాఠశాలలకు బదిలీపై వెళ్ళ న్న జానకి, చంద్రకళ, నరసప్ప లకు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు ఇతర పాఠశాలల నుండి తమ పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు పాండురంగప్ప, లక్ష్మీపతి, శ్రీన లకు ఆత్మీయ ఆహ్వానం పలికారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీధరమూర్తి , లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు అల్లూరి సీతారామరాజు: జిల్లా ఎస్పీ



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:భారత స్వాతంత్ర్యము కోసం పోరాడిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని ఆయన చరిత్రలోనే ఒక ప్రత్యేక అధ్యాయమని జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లా ఎస్పీ వి.రత్న అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర చరిత్ర లో నిలిచిన ఒక గొప్ప మహనీయుడు అన్నారు. బ్రిటీష్ వారి గుండెల్లో సింహస్వప్నంగా నిలిచి, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమని కొనియాడారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి తన ప్రాణాలర్పించావడన్నారు. దేశభక్తి స్ఫూర్తి, భారతీయ జాతీయవాదం జ్వాలలను రేకెత్తించిందన్నారు. దేశంలో బ్రిటిష్ పాలకుల దోపిడీ, , దమనకాండలకు వ్యతిరేకంగా నిలిచి తిరుగుబాటు చేపట్టేందుకు అనేకమందిని ప్రేరేపించిందని గుర్తుచేశారు. సీతారామరాజు సాగించిన సాయుధ పోరాటం తెలుగు జాతి చరిత్రలో నిలిచిపోయే ఒక మధుర ఘట్టమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు, ఎస్ బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, సూపరిండెంట్లు మల్లికార్జున ,సరస్వతి, ఆర్,ఐ లు వలి మహేష్, డిసి ఆర్ బి,ఐ టి ర్ బి సిఐ లు ,శ్రీనివాసులు, సతీష్ బాబు, ఏ ఆర్ ఎస్ ఐ శ్రీరాములు, నరేష్ డిపిఓ,ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా నాలుగు థియేటర్ల స్వర్ణోత్సవం

**- అనంతపురంలోని గౌరి, గంగ, గాయత్రి, గౌతమి థియేటర్లకు 50 ఏళ్లు**

**- కుటుంబసభ్యుల సమక్షంలో అంబరాన్నంటిన సంబరాలు**



అనంతపురం, మేజర్ న్యూస్ : ఇప్పటి రోజుల్లో ఒక్క సింగిల్ స్క్రీన్ థియేటర్ నడిపించడమే చాలా కష్టం అవుతోంది. అయితే అన్నీ మల్టీప్లెక్సులకు ఇచ్చేయడం, లేదా కొన్నింటిని కళ్యాణమండపాలగా మార్చేయడం తప్పనిసరిగా మారుతోంది. అలాంటి తరుణంలో కూడా ఎన్ని కష్టాలు ఎదురైనా తట్టుకుని, సినీ కళామతల్లికి సేవచేయడమే లక్ష్యంగా కొనసాగుతున్న అనంతపురంలోని గౌరి, గంగ, గాయత్రి, గౌతమి థియేటర్లు ఇప్పటికి 50 ఏళ్లు పూర్తిచేసుకున్నాయి. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల సమక్షంలో థియేటర్ల ఆవరణలో కేక్ కట్ చేసి, సంబరాలు చేసుకున్నారు. ఈ నాలుగు థియేటర్లను స్థాపించి ఇప్పటికి అర్ధ శతాబ్దం గడిచింది. నాటి నుంచి నేటి వరకు పట్టణవాసుల ఆదరాభిమానాలతో ఈ థియేటర్లన్నీ విజయవంతంగా నడుస్తున్నాయని వీటి వ్యవస్థాపకులు ఎస్. వెంకట నారాయణ రెడ్డి, ఎస్. ఒన్నూరు రెడ్డి, ఎస్. చిన్న వెంకటరెడ్డి, ఎస్. సీతారామిరెడ్డి, ఎస్. రామచంద్రారెడ్డి, ఎస్. రామకృష్ణారెడ్డి తెలిపారు. ముందుగా తమ తండ్రి సానె పెద్ద వీరారెడ్డి 1971లో ఈ భూమిని కొనడంతో ఆపటు గౌరీ సినీ కాంప్లెక్స్ నిర్మాణానికి కూడా ఆర్థికంగా సహకరించారని అన్నదమ్ములు ఆరుగురు చెప్పారు.

తమ థియేటర్లు 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వారు మాట్లాడుతూ, “1975 జులై 4వ తేదీన 980 సీట్ల సామర్థ్యం, 70 ఎంఎం స్క్రీన్, విభిన్నమైన ర్యాంప్ నిర్మాణంతో గౌరీ థియేటర్ ప్రారంభమైంది. 590 సీట్ల సామర్థ్యంతో ఉన్న గంగా థియేటర్ను 1981 జులై 16న ప్రారంభించాం. 700 సీట్ల సామర్థ్యం ఉన్న గాయత్రి థియేటర్ను 1987 డిసెంబర్ 25న, 313 సీట్ల సామర్థ్యం ఉన్న గౌతమి థియేటర్ను 1997 మే 2న ప్రారంభించాం. ఇప్పుడు ఈ నాలుగు థియేటర్లు కేవలం అనంతపురం పట్టణంలోనే కాక రాయలసీమ వాసులందరికీ సుపరిచితం. ఇవి వినోద రంగంలో సరికొత్త ప్రమాణాలను స్థాపించాయి. ఎప్పటికప్పుడు చిత్ర ప్రదర్శన రంగంలో వస్తున్న ఆధునిక మార్పులన్నింటికీ ఈ థియేటర్లలో స్థానం కల్పించాం. దాంతో ఇది సినీ వీక్షణ అనుభవాన్ని ఎప్పటికప్పుడు మారుస్తూ ఉంది. ఎత్తులో ఉండి చూసేందుకు వీలుగా బాల్కనీ సీటింగ్, తర్వాత పెద్ద సినిమాలు సుఖంగా చూసేందుకు పుష్ బ్యాక్ సీట్లు, డీటీఎస్ డాల్బీ సౌండ్ సిస్టమ్తో అత్యాధునిక శబ్ద నాణ్యత అందించాం. రాయలసీమ ఎండలతో ప్రేక్షకులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఎయిర్ కూలింగ్ సిస్టంలను కూడా ప్రవేశపెట్టాం. ఇక ఇక్కడి క్యాంటీన్లలో సినిమా అనుభవాన్ని ఏమాత్రం మిస్ కాకుండానే మంచి తాజా ఆహార పదార్థాలు అందుబాటు ధరల్లో పెట్టాం. ఇప్పటి వరకు ఈ థియేటర్లలో దాదాపు 250 సినిమాలు వంద రోజుల చొప్పున ఆడాయి. ఇలా రాయలసీమ వాసులందరికీ వినోదాన్ని పంచుతూ ఎప్పటికప్పుడు సరికొత్త సినీ వీక్షణ అనుభవాన్ని వారికి అందిస్తూ వారి ఆదరాభిమానాలతో మరో 50 ఏళ్లు కూడా ఇలాగే గడవాలని కోరుకుంటున్నాం” అని అన్నదమ్ములు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం

**- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి విశేష స్పందన**



చిలమత్తూరు మేజర్ న్యూస్:హిందూపురం శాసనసభ్యులు, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు సూపరి పాలన లో తొలి అడుగు భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం శు క్రవారం చిలమత్తూరు మండలం లో నిర్వహించారు. చిలమత్తూరు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాస రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, పిపి శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తో నే రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం సాధ్యమని పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా చిలుమ త్తూరు మండల కేంద్రంలోని స్థానిక నాయకులు, కార్య కర్తలు కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలుతీరును ప్రజలకు వివరించారు. మొదటగా గత ప్రభుత్వం అరాచకాలు చూడలేక కూటమి ప్రభుత్వమైన మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకొని ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని పేదరికాన్ని ప్రతి కుటుంబం నుండి దూరం చేసే దశగా అడుగులు వేస్తున్నారన్నారు. . అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాలో ఏడాదికి 20,000 ఆర్థిక సహాయం త్వరలో అందుతుం దన్నారు. ఆర్థిక ఇబ్బందుల మధ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఏడది కాలంలో ప్రజలు ఊహించిన దాని కంటే ఎక్కువ సంక్షేమ అభివృద్ధిని అందిస్తున్న సంద ర్భంలో ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అంజినప్ప, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, రంగారెడ్డి,నందిసప్ప,బాలాజీ,లక్ష్మీనారాయణ యాదవ్, శ్రీ దేవి,గౌరీశంకర్,తిప్పరెడ్డి, ముద్దన్న తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళితులంటే చంద్రబాబుకు చిన్న చూపు

**-దళితజాతికి చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి**

**- జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి**

మడకశిర మేజర్ న్యూస్: మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటనలో భాగంగా గుంటూరు జిల్లాలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చీలి సింగయ్య ఎస్సీ మాదిగ కులానికి చెందిన వ్యక్తిని కించపరిచే విధంగా కుక్కతో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమానిపల్లి నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళిత జాతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చీలి సింగయ్య అనే వ్యక్తి ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు మృతి చెందిన వ్యక్తిపై సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ఘోరమైన కుల ప్రాతిపదికన తక్కువ చేసి ఎస్సీ మాదిగ సామాజిక వర్గం మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయన్నారు.. గతంలో కూడా చంద్రబాబు నాయుడు ఎస్సీలుగా ఎవరైనా పుట్టాలి అనుకుంటారా అనే మాటలు ఉద్దేశపూర్వకంగానే అనటమే కాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన ప్రసంగంలో మృతుని గురించి మాట్లాడడం సమంజసం కాదన్నారు. చంద్రబాబు నాయుడు ఏనాడు దళితుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి అన్ని విధాలుగా ప్రోత్సహించిన సందర్భాలు లేవన్నారు. ఇప్పటికే దళిత ద్రోహిగా చంద్రబాబు ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు.ఇప్పటికైనా దళితులను కించపరిచే విధంగా మాట్లాడడం మానుకొని దళితుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తెలియజేశారు.






## చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### – పిడిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావలి

హిందూపురం మేజర్ న్యూస్: – పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శుక్రవారం పి డి ఎస్ యు విద్యార్థి జిల్లా అధ్యక్షుడు బాబావలి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. పెండింగ్ లో ఉన్న 4,200 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. జీవో నెంబర్ 77ను రద్దు చేయాలి.మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలి. 107, 108 జీవోలను రద్దు చేయాలి. షరతలు లేకుండా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్ట్ లు అన్నింటిని తక్షణమే భర్తీ చేయాలి.సంక్షేమ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్,మెస్ చార్జీలను పెంచాలి. నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలి. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భగత్, జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర, పట్టణ నాయకులు మహేష్, నరసింహ ,కిరణ్, సురేష్ ,గోవిందా ,చరణ్, నరేష్, ధనుంజయ్, భరత్ పాల్గొన్నారు.

## కౌలు రైతు కార్డుకు దరఖాస్తు చేసుకోండి

### – మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప



మడకశిర మేజర్ న్యూస్ : మండలంలోని కౌలు రైతులు వారి గ్రామ రెవెన్యూ అధికారిని మరియు రైతు సేవా కేంద్రం సిబ్బందిని కలిసి కౌలు రైతు కార్డుకు ధరఖాస్తు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌలు రైతు కార్డుకు 11 నెలల కాల పరిమితి మాత్రమే ఉంటుంది. కౌలు రైతుకు దరఖాస్తు చేసుకొనేవారు భూయాజమాని యొక్క ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం లేదా 1 బి, ఫోటో అలాగే కౌలు రైతు యొక్క ఆధార కార్డు, ఫోటో తెసుకొని స్థానిక వీఆర్వో , వివిఎ సంప్రదించాలని కోరారు. కౌలు రైతు కార్డు కలిగిన వారు పంట నమోదు చేసుకుంటే వారికి అన్నదాత సుఖీభవ, పంట నష్ట పరిహారం వంటి పథకాలు లబ్ది పొందవచ్చునన్నారు. బ్యాంకుల ద్వారా ఋణ సదుపాయం అదేవిధంగా వారికి సున్నా వడ్డీ పథకం కూడా వర్తిస్తుందన్నారు. కావున కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రిటైర్డ్ ఏఆర్ ఎస్ఐ జల్ల లక్ష్మన్నకు ఘన సన్మానం

### – ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి..మాజీ మంత్రి పల్లె

నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి లో విధులు నిర్వహిస్తూ ఈనెల 30న ఏఆర్ ఎస్ఐ జల్ల లక్ష్మన్న పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏఆర్ఎస్ ఐ లక్ష్మన్న స్వగ్రామం కుటాలపల్లి , కాగా నల్లమాడ నందు స్థిరపడ్డారు. స్వగ్రామంలో ఆయనకు గ్రామస్తులు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఈ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జల్ల లక్ష్మణ పూలమాల వేసి, దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా నే వక్తలు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అన్నారు. వారు పని చేసిన చోట ప్రజలకు చేసిన సేవలు గుర్తింపుగా ఉంటాయన్నారు. అలాంటి వారు ఎన్ని కాలా లైనా ప్రజల హృదయాల్లో వారు చేసిన సేవలు కొనియాడ పడతాయన్నారు. పదవీ విరమణ అనంతరం సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొని సలహాలు సూచనలు ప్రజలకు ఇవ్వాలని ప్రజాసేవ కార్యక్రమం లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు, కోట్ల మంజూ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మైలే రామచంద్ర, అరవింద్ బాబు, పి అభి, కొండ్రెడ్డి బయారెడ్డి, రమణారెడ్డి, కేశవరెడ్డి, కేబి మంజునాథ రెడ్డి, డి హనుమంత్ రెడ్డి,నరసింహులు, వలం కృష్ణయ్య, పాల అంజనమ్మ, కిష్టప్ప, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఇది తొలి అడుగు మాత్రమే..

# నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చూస్తారు

- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- పింఛన్లు, రేషన్ కార్డులు, ఇంటి స్థలాలపై విజ్ఞప్తులు
- త్వరలోనే 3సెంట్లతో ఇళ్లు నిర్మించి ఇస్తామన్న ఎమ్మెల్యే సునీత
- ముక్తాపురంలో ఇళ్ల నిర్మాణాన్ని రోల్ మోడల్గా చేశామన్న సునీత



రాప్తాడు మేజర్ న్యూస్ : ఏడాది కాలంలో తాము చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలకు ఇది తొలి అడుగు మాత్రమేనని.. రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి, సంక్షేమం చూస్తారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శుక్రవారం కనగానపల్లి మండలం ముక్తాపురం గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. గ్రామంలో మొత్తం 98శాతం మంది కూటమి పాలన చాలా బాగుందని చెప్పగా.. ఒకరిద్దరు మాత్రం ఫర్వాలేదు అని చెప్పారు. దీనికి గల కారణాలను కూడా ఎమ్మెల్యే సునీత తెలుసుకున్నారు. తమకు గత ప్రభుత్వంలో పింఛన్లు, రేషన్ కార్డులు తొలగించారని.. అందువలన సంక్షేమ పథకాలు రావడం లేదన్నారు. ఇది వైసీపీ నాయకులు కక్షతో చేసిన నిర్వాకం అని.. త్వరలోనే మీకు రేషన్ కార్డులతో పాటు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత టీడీపీ హయాంలోనే నిర్మించిన మోడల్ కాలనీని ఆమె సందర్శించారు. ఆ రోజు మీరు ఇచ్చిన ఇళ్ల వలన తాము ఎంతో సంతోషంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ముక్తాపురంలో నిర్మించిన మోడల్ కాలనీని అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందర్శించారన్నారు. ఈ నిర్మాణాలను చూసి దీనిని రోల్ మోడల్ గా తీసుకోవాలని గృహ నిర్మాణశాఖకు ఆదేశిలిచ్చారని గుర్తు చేశారు. ఈ ఏడాది కాలంలో అనేక హామీలు నెరవేర్చామని.. ఇందులో తల్లికి వందనం, పింఛన్ల పెంపు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు ప్రారంభం వంటివి ఉన్నాయన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు 20వేలు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం వంటి పథకాలు కూడా ప్రారంభమవుతాయన్నారు. తాము అంతా చేశామని చెప్పుకోవడానికి రాలేదని.. ఇప్పుటి వరకు అందించిన వాటి గురించి చెబుతూ ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి వచ్చామన్నారు. చాలా మంది ఇళ్ల స్థలాల గురించి అడిగారని.. త్వరలోనే గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి 3సెంట్లతో ఇంటి స్థలంతో పాటు పక్కా ఇళ్లు కూడా నిర్మించి ఇస్తామని చెప్పారు. గ్రామంలో నాగులకట్ట నిర్మాణం, కాలనీలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు వంటివి తన దృష్టికి తీసుకొచ్చారని.. వాటిని కూడా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

అనంతరం కనగానపల్లి మండల కేంద్రంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్షిత త్రాగునీటి కేంద్రాన్ని ప్రారంభించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ వాటర్ ప్లాంట్ నిర్లక్ష్యానికి గురికాగా.. కూటమి ప్రభుత్వం వచ్చాక.. 3.50లక్షల నిధులతో మరమ్మతులు చేయించారు. ఈ వాటర్ ప్లాంట్ ను స్థానిక నేతలు, అధికారులతో కలసి ప్రారంభించారు.

# అనైక్యతతో అనిశ్చితిలో పరిగి బీజేపీ

### – పరిగి బిజెపిలో తారాస్థాయికి వర్గ విభేదాలు



పరిగి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని మండలాలలో బిజెపి పార్టీ మోడీ హవా కొనసాగుతుంటే పరిగి మండలంలో మాత్రం రోజురోజుకీ పార్టీ దిగజారిపోతోంది అందుకు కారణం మండల స్థాయి నాయకులే అని బహిరంగంగా ప్రజలు చర్చించుకుంటున్నారు ఇటీవల రాజకీయాల్లో కొత్తగా ప్రవేశించిన నాయకుడు పార్టీ నాయకుల మధ్య విభేదాలు సృష్టించినట్లు అందుచేత గత కొన్నేళ్లుగా పనిచేస్తున్న సీనియర్ నాయకులు కూడా పార్టీకి దూరం కాకపోయినా పార్టీ వ్యవహారాలను పట్టించుకోకుండా ఉన్నారు, రాష్ట్రంలో పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ గత ఎన్నికల్లో వైసిపి హవా కొనసాగినప్పటికీ స్థానికంగా ఉన్న బిజెపి గత నాయకుల ఐక్యతతో పనిచేయటంతో ఒక ఎంపీటీసీ స్థానాన్ని గెలుచుకొని జిల్లాలోనే నాయకులను ఆశ్చర్యపరిచారు, అలాంటిది ప్రస్తుతం కనీసం వార్డు మెంబర్లకు కూడా గెలవడానికి అవకాశం లేకుండా బీజేపీని భ్రష్టు పట్టించారని ఓ సీనియర్ నాయకుడు వాపోయాడు, దీనికంతటికీ కారణం ట్రస్టు పేరుతో పార్టీ వ్యవహారాలను నడుపుకుంటూ స్వలాభం కోసం పార్టీని వాడుకుంటున్నట్లు మొహమాటం లేకుండా సీనియర్ నాయకులు చర్చించుకుంటున్నారు ,గతంలో కష్టపడిన నాయకులను, కార్యకర్తలను, వదిలేసి వైసీపీలోని, టిడిపిలోనూ, తనకు అనుకూలంగా ఉన్న కొంతమంది నాయకులను వెంటవేసుకొని పార్టీ పేరు చెప్పుకొని కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో పని చేస్తున్న సీనియర్ నాయకులు పార్టీకి దూరమవుతున్నారు ఇంతవరకు ఈ విషయాన్ని పై స్థాయి నాయకులకు తెలియకపోవడం విడ్డూరం, దీనికి కూడా సదరూ నాయకుడు తనకున్న పలుకుబడితో స్థానిక విషయాలను వ్యవహారాలను కూడా ఆ పార్టీ నాయకులకు తెలియకుండా ఉంచుతున్నారని పార్టీ సీనియర్ నాయకులు అనుకుంటున్నారు, ఇప్పటివరకు ఎప్పుడూ లేనివిధంగా వర్గాల వారీగా తమ తమ కార్యక్రమాలను చేసుకుంటున్నారు పార్టీ ప్రతిష్టతకు పని చేయాల్సిన నాయకులు స్వలాభం కోసం పని చేసుకుంటున్నారని గుసగుసలు వినపడుతున్నాయి, ఇకనైనా మారి అందరూ కలిసి పార్టీ కోసం పనిచేసుకుంటారు లేదో వేచి చూడాలి.

## ఘనంగా శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి



అగళి మేజర్ న్యూస్: స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసిల్దార్ సుబ్బారావు ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి రెవెన్యూ సిబ్బంది నివాళులు అర్పించారు. తహసిల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం పోరాడిన యోధుడు అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు అని, చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి, రెండేళ్లపాటు బ్రిటీషర్లకు కంటిమీద కునుకు లేకుండా చేసిన సీతారామరాజు తనను నమ్ముకున్న ప్రజల కోసం 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేశాడు. ఆ మహావీరుని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుబ్బారావు, వీఆర్వోలు నరసింహామూర్తి,లావణ్య, కుమారి, వరలక్ష్మి పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబుపై అనంతపురం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అనంతపురం వైసీపీ దళిత సంఘం నాయకులు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో ప్రమాదవశాత్తు మృతిచెందిన దళితుడు చీలి శింగయ్య మృతివిషయం బాధాకరమని,. అయితే,ఈ నెల 3 వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పర్యటనలోమాట్లాడుతూ దళితుడైన చీలి శింగయ్య మరణం పట్ల దళిత జాతిని అవమానపరిచే విధంగామాట్లాడడం జరిగింది. సాక్షాత్తూ ముఖ్యమంత్రి హెరీదాలో మాట్లాడుతూ శింగయ్యను కుక్కనుఈడ్చినట్లు ఈడ్చి పడేశారు అని మాట్లాడడం, ముఖ్యమంత్రి ఇలా అనడం. దళితులను కుక్కలతోపోల్చడం ఎంతమాత్రం సరికాదు. గతంలో కూడా "దళితులుగా ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా" అని చంద్రబాబు నాయుడు గారు మాట్లాడడం జరిగింది. దళిత గిరిజనులను అవమాన పరిచేవిధంగా, మా మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడినారు.దళిత గిరిజనులంతా తీవ్రంగా ఈ మాటల్ని ఖండిస్తున్నాం. ఈ విషయం మీద చట్టపరమైనచర్యలు తీసుకొంటూ ఎస్సీ, ఎస్టీ (ఎ.ఓ.ఎ) యాక్టు ప్రకారం కేసు నమోదు చేయాలి అని ఆయనమాట్లాడిన మాటల్ని ఈనాడు దినపత్రికలో బ్యానర్ ఐటమ్లో ముద్రించి దళిత, గిరిజనుల మనోభావాలుమరింత దెబ్బతీశారు అని వైసిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాకుండా మా ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేవిధంగా, ఆత్మగౌరవాన్నికించపరిచేవిధంగా పదేపదే తెలుగుదేశం పార్టీ వారు ఈనాడు పత్రికలు మాట్లాడడం, ప్రకటించడం,చట్టరీత్యా నేరం.కావున వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని మా దళిత, గిరిజన వర్గాల ప్రజలకు న్యాయంజరిగేలా చర్యలు తీసుకోవాలని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ వారికి విజ్ఞప్తి చేస్తున్నాము. అని ఫిర్యాదు చేశారు. రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో అందుబాటులో లేకపోవడంతో హెడ్ కానిస్టేబుల్ కి ఫిర్యాదు చేశారు.

## బెల్ట్ షాపుల నిర్మూలనకు వెంటనే చర్యలు తీసుకోవాలి

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. అనంతపురం జిల్లాలో విస్తరిస్తున్న బెల్ట్ షాపులు, మద్యం అక్రమ విక్రయాలపై ఆందోళన వ్యక్తం చేసింది NFIW (నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ వుమెన్) ఆల్ ఇండియా యువజన ఫెడరేషన్ అనంతపురం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు అనంతరం అనంతరం ,జిల్లా ఎక్సైజ్ అధికారి జైనాథ్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న %చీఖీ×ఔ% రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి పద్మావతి రాష్ట్ర నాయకులు,జి.సంతోష్ కుమార్ మరియు మాట్లాడుతూ గామాల నుంచి పట్టణాల వరకు బహిరంగంగా బెల్ట్ షాపులు నడుస్తున్నా సంబంధిత అధికారులు మౌనంగా ఉండటం అత్యంత నిరాశ కలిగించే విషయం. కొంతమంది రాజకీయ నాయకులు, పోలీసు అధికారులు బెల్ట్ వ్యాపారానికి ప్రత్యక్ష, పరోక్ష సహకారం అందిస్తున్నారని అనంతపురం నగరంలో ప్రధానమైన రెస్టారెంట్లో మద్యం విక్రయాలు జోరుగా సాగుతోంది 24 గంటలు అనంతపురం నగరంలో మద్యం విక్రయాలు జోరుగా సాగిస్తున్నారని ప్రజల్లో నమ్మకం నెలకొంది," అని విమర్శించారు. "ప్రభుత్వ యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకోకపోతే, బాధిత కుటుంబాలతో కలిసి బహిరంగ ప్రజా ఉద్యమాన్ని ప్రారంభిస్తామన్నారు. ఎక్సైజ్, పోలీస్ కార్యాలయాల ఎదుట నిరసనలు, ధర్నాలు నిర్వహిస్తామన్నారు.

## వైఎస్ఆర్కు నివాళులర్పించిన పాల ఏకరి సంఘం నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్: మండలంలోని దొన్నికోట గ్రామానికి చెందిన పాల ఏకరి సంఘం నాయకులు శుక్రవారం మండల కేంద్రం లోని మాజీ సీఎం స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన కులాలలో పాల ఏకరి కులం, వెనుకబడిన కులమని బీసీల్లో చేర్చాలని అనేకమార్లు రాజకీయ నాయకులు విన్నవించిన ప్రయోజనం లేకపోవడంతో మహా నేత దివంగత రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంగా పాల ఏకరి కులస్తులకు న్యా యం చేసిన మహానేత అని కొనియాడారు. అందుకు 2008లో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాల ఏకరి కులస్తులను ఆదుకున్న ముఖ్యమంత్రిని పాల ఏకరులకు గుర్తిం పునిచ్చిన మహానేత వైయస్సార్ చలువ వల్లే నేడు అనేక పదవులు, ఉద్యోగాలు విద్య రంగాలలో ముందుకు వెళ్లి ఆర్థికంగా నిలదొక్కు కుంటున్నారని వివరించారు. అంతేకాకుండా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల ఏకరలను గుర్తించి కార్పొరేషన్ కేటాయించి అనేక మందికి డైరెక్టర్లు నియమించడం దాని ద్వారా నల్లమాడ మండలంలో కూడా మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గుర్తింపు నిచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో అనేక మంది కి సర్పంచులు, ఎంపీటీసీ స్థానాల్లో అవకాశం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి అశ్వర్థ నాయుడు, నాగరాజు నాయుడు, చిన్న రాముడు, చంద్ర నాయుడు, నరసింహా నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వ హయాంలో రాజధాని, పోలవరం నిర్మాణం గాలికొదిలేశారు

**- ముఖ్యమంత్రి చంద్రబాబు సంపద సృష్టించి ఏపిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు.**

**- వేరుశనగ పంటలో కూలీలతో కలసి కలుపుతీసిన ఎమ్మెల్యే పల్లె సింధూర**

**- ఇంటింటికి కూటమి పాలనలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**కొత్తచెరువు మేజర్ న్యూస్ :** గత ఐదేళ్ల వైసిపి పాలనలో అమరావతి రాజధాని పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులను పూర్తిగా గాలికి వదిలేశారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విమర్శించారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు మండలం మరుకుంటపల్లి పంచాయతీలో ఇంటింటికి కూటమి ప్రభుత్వ పాలన కార్యక్రమంలో భాగంగా ఎంపీ పార్థసారథి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. మరుకుంట పల్లికి విచ్చేసిన ఎమ్మెల్యే ,ఎంపీ, మాజీ మంత్రి కి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ ప్రజలు నీరాజనాలు పలికారు. ముందుగా గ్రామంలో బీరప్ప స్వామి ఆలయం వద్ద రూ.10లక్షలతో కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ఇంటింటికి కూటమి ప్రభుత్వ పాలన అనే కార్యక్రమంలో భాగంగా మరకుంటపల్లి నుంచి



పోతులకుంట గ్రామానికి వెళ్తున్న దారిలో వేరుశనగ పంట పొలంలో కలుపుతీస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి ఎమ్మెల్యే ఆప్యాయంగా వారిని పలకరించారు. వారితోపాటు పొలంలో కలుపు తీసి కొద్దిసేపు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు టిడిపి మండల కన్వీనర్లు రామకృష్ణ వలిపి శ్రీనివాసులు టిడిపి సీనియర్ నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి , పోతుల ఉంటా మాజీ సర్పంచ్ సూర్యనారాయణ ,సామకోటి ఆదినారాయణ, సురేష్ ,సుధాకర్ , బండ్లపల్లి సర్పంచ్ రవి ,లోకేశ్ భాగ్య, అనిల్ కుమార్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద వర్ధంతి



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని స్వాతి క్లినిక్ కార్యాలయం నందు బుట్టి నాగభూషణం నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. భారతదేశ కీర్తి, ప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింప చేసిన వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. మేలుకో గమ్యం చేరేవరకు .. ఓ భారత్ ప్రపంచాన్ని మేలుకొలుపు అని నానుడి యువతను ఎంతో ప్రభావితం చేశారని తెలిపారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొండ్రెడ్డి బయారెడ్డి, మధుసూదన్ రెడ్డి, పాల కిష్టప్ప, అంజనమ్మ ,అశోక్ కుమార్, కృష్ణయ్య, అరవిందబాబు, సురేందర్ రెడ్డి, అభి, రామకృష్ణ ,రామప్ప, రవి, నారాయణ నాయక్, జనసేన మండల కన్వీనర్ మహేష్, టిడిపి నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

పామిడి, మేజర్ న్యూస్ : వామపక్షాల ఆధ్వర్యంలో 9న చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి పేర్కొ న్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో శుక్రవారం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేఖ విధానాలకు నిరసనగా 9న సార్వత్రిక సమ్మెను చేపట్టామన్నారు. ఈ సమ్మెలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు భాగస్వామ లు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ సర్కిల్లో నిరసన చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి మల్లేష్, ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, కార్యదర్శి ముత్యాలు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి శివకుమార్, షాషావలి, నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శంకర, కుమార్ తదితరులు పాల్గొ న్నారు.

## గంజాయి విక్రేతలపై ఉక్కుపాదం

**- నేడు 12 మందికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష 20వేల జరిమానా**

**- ముగ్గురికి ఒక సంవత్సరం జైలు శిక్ష ..**

**- పదివేల రూపాయలు జరిమానా**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : (గంజాయి కేసులో 17 మందికి జైలు శిక్ష... అనంతపురం ఫస్ట్ ఏ.డి.జే కోర్టు జడ్జి శ్రీమతి సత్యవాణి తీర్పు వెలువరింపు ఈ కేసులో మొత్తం 20 మందిపై 2018 లో అనంతపురం ఒన్ టౌన్ పోలీసు స్టేషన్లో కేసు నమోదు వీరిలో ఇప్పటికే ముగ్గురు చనిపోగా... 12 మందికి చెరో 5 సంవత్సరాలు, రూ. 20 వేలు జరిమాన... మిగితా ఐదుగురికి చెరో ఏడాది జైలు.... 10 వేలు జరిమాన. 3 కిలోల గంజాయి, రూ.40,12,000/- నగదు, 32 సెల్ ఫోన్లు, రెండు ల్యాప్ టాప్ లు , ప్రింటర్ , 2 క్యాల్కులేటర్లు, హాట్ స్పాట్ రూటర్ , కారు, తదితరాలు

కేసు నమోదు, అరెస్టు దర్యాప్తు, చార్జిషీటు దాఖలు అధికారులు ఈ పక్కాగా కేసులో చర్యలు తీసుకుని జైలు శిక్ష పడేలా కృషి చేసిన సి.ఐ లను ప్రాసిక్యూషన్ తరుపున వాదించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మినారాయణరెడ్డి, కోర్టు మానిటరింగ్ సెల్ ఏఎస్సై శ్రీనివాసులు, కోర్టు కానిస్టేబుల్ రజాక్ , గిరి మహేష్ లను జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించారు.

## విద్యుత్ చార్జీల పెంపుపై నేడు సిపిఐ నిరసనలు

**- జిల్లా కార్యదర్శి సీ. జాఫర్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: పారిశ్రామికవేత్త అదానీకి లబ్ధి చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ఒప్పం దాలు అమలులో భాగంగా పేదల ఇళ్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు, ట్రప్ అప్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపడాన్ని నిరసిస్తూ.. నేడు జిల్లా వ్యాప్తం గా మండల కేంద్రాలలో సిపిఐ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సి జాఫర్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అదానితో విద్యుత్ ఒప్పందాల వల్ల 25 ఏళ్ల పాటు ప్రజలపై లక్ష పదివేల కోట్లు భారం పడుతుందని, ఇలాంటి భారాలను రద్దు చేసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. అవసరమైతే విద్యుత్ శాఖ కార్యాలయాలను కూడా ముట్టడించాలని సిపిఐ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.



## సుపరిపాలనలో తొలి అడుగు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు సూపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలో 3వ వార్డులో శుక్రవారం టీడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమం నిర్వచించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల నుంచి కూటమి ప్రభుత్వం పరిపాలనపై విశేష స్పందన లభించిందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కోఆర్డినేటర్ శ్రీనివాస రావు, మాజీ మునిసిపల్ చైర్మన్ జెవి అనిల్ కుమార్, కురుబ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరిమళ, కౌన్సిలర్ నాగేంద్రమ్మ, టౌన్ ప్రెసిడెంట్ వెంకటేశ్, రమణ, శ్రీదర్ తదితరులు పాల్గోన్నారు.

## బియ్యం అక్రమ రవాణా పై విజలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీ

### 87 బస్తాల పిడిఎస్ బియ్యం స్వాధీనం ఇద్దరిపై కేసు నమోదు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా బి హారేహాళ్ సమీపంలోని లింగమనహళ్లి వద్ద బొలెరో వ్యాన్లో అక్రమ రవాణా చేస్తున్న 87 బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు విజిలెన్స్ సిఐ జమాల్ బాషా తెలియజేశారు గత కొన్ని రోజులుగా పిడిఎఫ్ అక్రమంగా రవాణా చేస్తున్నారని వచ్చిన సమాచారంతో జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేశామని అందులో భాగంగా తనిఖీలు బిహరి హల్ వద్ద బొలెరో వ్యాన్లు తీసుకెళ్తున్న పిడిఎఫ్ స్వాధీనం చేసుకున్నట్లు మీడియాకు తెలిపారు

## భాష్యం పాఠశాలలో వన మహోత్సవం

### వనాలు పెంచుదాం ప్రకృతిని కాపాడుదాం

### - ప్రిన్సిపల్ అశోక్ కుమార్




హిందూపురం కల్చరల్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలోని భాష్యం పాఠశాల ప్రాంగణంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పలు రకాల మొక్కలను నాటి, "పచ్చదనం భవిష్యత్తుకి పునాది" అనే నినాదంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైతన్య గంగిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణం మనందరి బాధ్యత అని, చిన్న వయసులోనే పిల్లల్లో ప్రకృతిపై ప్రేమ పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చెట్ల వల్ల లభించే లాభాలు, వాటి వలన భవిష్యత్తు తరాలకు కలిగే మేలును వివరించారు. స్కూల్ ప్రిన్సిపల్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ వన మహోత్సవం ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పచ్చదనం పట్ల అవగాహన పెరిగిందని, ప్రతి సంవత్సరం ఇలా మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో ఆనందంతో పాల్గొన్నారు.

## బోరు మోటారుకు చందాలు వేసి మరమ్మతులు

### - పట్టించుకోని ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : గాండ్లపెంట మండలం గొడ్డు వెలగల పంచాయతీ గుండేవాండ్లపల్లి బీసీ, ఎస్సీ కాలనీలకు ఉన్న ప్రభుత్వ బోరు మోటర్ వారం రోజుల క్రితం కాలిపోవడం జరిగింది. అప్పటి నుంచి అక్కడి ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. బోరు మోటర్ మరమ్మతుకు గురైందన్న విషయం ఆర్డబ్ల్యూఎస్, ఎంపీడీవో లకు ఫోన్ ద్వారా గ్రామస్తులు ఫిర్యాదు చేయగా.. స్పందించలేదని గ్రామస్తులు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి బదిలీ కావడం, నూతన కార్యదర్శి ఇంకా బాధ్యతలు చేపట్టలేదని, కనీసం ఆయన ఉండి ఉంటే వారి దృష్టి కైనా తీసుకెళ్లే వారమని గ్రామస్తులు తెలిపారు. వారం రోజులైనా ఉన్నతాధికారులు స్పందించకపోవడం, సర్పంచ్, ఎంపీటీసీ పట్టించుకోకపోవడంతో గ్రామస్తులే స్వచ్ఛందంగా చందాలు వేసుకొని బోరు మోటారుకు మరమ్మతులు చేయించుకోవడం జరిగింది. నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఏర్పడితే వెంటనే సమస్య తీర్చేలా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అధికారులకు ఆదేశించిన వారు పట్టించుకోకపోవడం కొసమెరుపు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో తాగునీటి సమస్య నెలకొనకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పురం ప్రభుత్వ ఆస్పత్రికి సిటీ స్కానింగ్ మిషన్ అందజేస్తాం

### - మంత్రి సత్య కుమార్ యాదవ్



హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో సిటీ స్కానింగ్ లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందుల కు గురి అవుతున్న విషయం గమనించి బిజెపి మాజి పట్టణ అధ్యక్షులు కరణం నాగేష్ బాబు విజయవాడలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఆయన వేంటనె స్పందించి హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కి సిటీ స్కానింగ్ మిషన్ ను మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ విషయం గురించి బిజెపి మాజి పట్టణ అధ్యక్షులు కరణం నగేష్ బాబు ఆద్వర్యంలో ఆసుపత్రి ఇంచార్జ్ సూపర్ డెంట్ డాక్టర్. అన్నపూర్ణ ని కలిసి వాటి వివరాల గురించి మాట్లాడటం జరిగినది. పేద ప్రజలు ఆసుపత్రి లొ సిటీ స్కాన్ లేకపోవడం వల్ల ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. పేదలు కష్టాలను అర్థం చేసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిజేసినారు. ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ అధ్యక్షులు చక్రపాణి రెడ్డి, మాజి పట్టణ శాఖ నాయకులు అర్జున్, రవి ,సత్యనారాయణ, ఫక్రుద్దీన్, నంజప్ప ,మూర్తి, ముత్యాలప్ప తదీతదరులు పాల్గొన్నారు.

## మూడవరోజు సుపరిపాలనపై ఇంటింటికి కరపత్రాల పంపిణీ

మడకశిర మేజర్ న్యూస్: ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడి సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో ప్రజలకు అందించిన సుపరిపాలనపై మడకశిర ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిర పట్టణంలోని ఒకటి మూడు ఎనిమిది వార్డులలో ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తు సుపరిపాలనకు సంబంధించిన కరపత్రాలకు ప్రజలకు అందించి వాటి గురించి వివరించారు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. అనంతరం ప్రభుత్వం ప్రజలకు ఉత్తమ పరిపాలన సుపరిపాలన అందిస్తోందని ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ వార్డ్ ప్రజలకు వివరించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రజల నుండి ప్రభుత్వ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై స్పందన అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు ప్రజల సమస్యలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఎమ్మెల్యే పర్యటించిన వార్డ్ లలో రోడ్లు డ్రైనేజీలు మంచినీటి సదుపాయాలు సొంత ఇల్లు లేని వారికి ఇల్లు



నిర్మించడం ప్రభుత్వ సంక్షేమ పథకాలు పాఠశాలలు అంగన్వాడీలు వంటి వాటిలో అందుతున్న సదుపాయాలు చేయాల్సిన మార్పులు చేర్పులపై కూడా ఎమ్మెల్యే తగు చర్యలు తీసుకుంటూ కార్యక్రమాన్ని కొనసాగించారు..... స్థానిక పార్టీ నాయకులను ప్రజా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని ఆదేశించారు అధికారులు సైతం ప్రజలు తమ వద్దకు ఏ సమస్యపై వచ్చినా వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి కన్వీనర్లు,క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, కౌన్సిలర్లు అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధికి నిధులు కేటాయించాలి

అనంతపురం రూరల్ మేజర్: అనంతపురం జిల్లా సమగ్ర అభివృద్ధికి నిధులు కేటాయించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో రాప్తాడు నియోజకవర్గ కార్యవర్గ సమావేశం ఆత్మకూరు మండల సహాయ కార్యదర్శి శివ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మల్లికార్జున మాట్లాడుతూ అనంతపురం జిల్లా సమగ్ర అభివృద్ధికి పదివేల కోట్లు నిధులు కేటాయించాలన్నారు. అనంతపురం జిల్లాకు ప్రధాన నీటి వనరైన నాలుగు దశాబ్దాలుగా పనులు జరుగుతున్న హంద్రీ నీవా పనులను పూర్తిచేయడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. మోడీ ప్రభుత్వం పేదల సమస్యల పరిష్కారం విస్మరించి.... ప్రజల ఆకలి తీర్చలేని యోగా కార్యక్రమం కోసం రూ.300 కోట్లు ఖర్చు చేసిందని విమర్శించారు. దేశ సరిహద్దులో జరిగిన యుద్ధంలో ఎంతమంది టెర్రరిస్టులు దేశంలో వచ్చి జవాన్లను, ప్రజలను చంపారో ఇంతవరకు వెల్లడించడం లేదని, కానీ దేశంలో అడవుల్లో సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకు... మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్లు చేసి .. ఆనందంతో కేరింతలు కొట్టడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి పి రామకృష్ణ, సాయి కార్యదర్శి శ్రీకాంత్, మండల కార్యదర్శి రమేష్ వివిధ మండల కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.




## మంచి ఆహారపు అలవాట్లే పిల్లలకు ఆరోగ్యం

### - ఆహారపు అలవాట్లతోనే మంచి ఆరోగ్యము

### -డాక్టర్ కేశవులు



హిందూపురం కల్చరల్ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం రూరల్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ వద్ద గల లోటస్ పబ్లిక్ స్కూల్ పాఠశాలలో ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ శ్రీ సత్యసాయి జిల్లా విభాగం అధ్యక్షులు డాక్టర్ కేశవులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు మంచి ఆహారపు అలవాట్లు జంక్ ఫుడ్ వల్ల అనర్థాలు అనే అంశంపై డాక్టర్ రామచంద్ర రావు తో కలిసి అవగాహన కల్పించారు. విద్యార్థులకు మంచి ఆహారం అనే అంశంపై దాదాపు 5 గంటల పాటు వివిధ మాధ్యమాల ద్వారా వివరంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రజిత్ రెడ్డి, ప్రిన్సిపల్ సూర్యనారాయణ, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు జాయింట్ ఎల్పీఎంలను సద్వినియోగం చేసుకోండి : తహసిల్దార్

అమడగూరు, మేజర్ న్యూస్ : సమగ్ర రీ సర్వేలో భాగంగా మండలంలోని రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో జాయింట్ ఎల్పీఎంలు వల్ల రైతులు ఫీవర్ ఇబ్బందులు పడే వారిని, రైతుల శ్రేయస్సు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఎల్ పి యం లను తొలగించేందుకు అవకాశం కల్పించిందని తహసీల్దార్ రామనాథరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రామనాథ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు దృష్ట్యా జాయింట్ గా ఉన్న రైతుల భూములు అందరూ కలిసి వస్తే జాయింట్ ఎల్ పి యం లను తొలగించేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ సూచించారు.



# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## – కార్మిక, ప్రజా సంఘాల నేతల పిలుపు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: లేబర్ కోడ్స్ ను రద్దు చేసి కార్మిక చట్టాలను కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, సిఐటియూ జిల్లా కోశాధికారి గోపాల్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, వైఎస్ఆర్టియు జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర కార్మిక సంఘాలు జులై 9 న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని శుక్రవారం ఎన్జీవో హెూమ్ లో కార్మిక,ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఏఐటీయూసీ నగర అధ్యక్షులు చిరంజీవి, సిఐటియు నగర అధ్యక్షులు వెంకటనారాయణ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా రాజారెడ్డి,గోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి జులై 9 న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మె చేపట్టాయన్నారు.కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక హక్కులను పూర్తిగా హరించిందన్నారు,కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నా అమలు జరగడం లేదన్నారు.అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు,కేంద్రంలో 8 వ రాష్ట్రంలో 12 వ వేతన సంఘం ఏర్పాటు చేయాలన్నారు.కార్మిక చట్టాలను కొనసాగించి లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు.ప్రైవేటీకరణ విధానాలు నిలుపుదల చేసి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్నారు,సుప్రీం కోర్టు సూచన మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వన్నారెడ్డి, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మంజు, ఏఐటియుసి నగర కార్యదర్శి కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

# జల్లిపల్లి గ్రామంలో పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ...

## జై భీమ్రావు భారత్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జి రామప్ప నాయక్



కూడేరు మేజర్ న్యూస్: పరిధిలోని జల్లిపల్లి గ్రామపంచాయతీ నందు ఎంపీ యు పిఎస్ పాఠశాల లో విద్యనభ్యసించుచున్న 80 మంది పేద విద్యార్థులకు జైభీమ్ రావ్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ రామప్ప నాయక్.శుక్రవారం నోట పుస్తకాలు విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఉరవకొండ నియోజకవర్గం వ్యాప్తంగా పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు జడ శ్రవణ్ కుమార్ఆదేశాలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో జైభీమ్ రావ్ పార్టీ ఆధ్వర్యంలోజర్నలిస్టుల పిల్లలకు నోటు పుస్తకాలు, వృద్ధులకు చీరలు దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలు చూసి పలు గ్రామస్తులు ప్రజా సంఘ నాయకులు జైభీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ కు ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ రామప్పనాయక్అభినందనలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాప్తాడు నారాయణ తదితరులు పాల్గొన్నారు..

# బదిలీపై వెళ్లిన టీచర్లకు ఘన సత్కారం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సనప స్కూల్ టీచర్స్ గట్టు నాగరాజు, రమణారెడ్డి, అనురాధ ,ప్రభాకర్ చంద్రకళ ,కవిత, కుసుమమ్మ ఘనంగా సన్మానించారు. సనప హై స్కూల్ స్టాప్ ఈ ప్రోగ్రాం కి హెచ్ఎం సుధా, లలిత, హరిత, అరుణ, శశికళ, రామ్మోహన్, మదన్, మురళి, మల్లికార్జున్ రెడ్డి ,నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



## రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో

# వంగవీటి మోహన్ రంగ జయంతి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం రాయలసీమ బలిజ మహా సంఘం అధ్యక్షులు తొండపునాటి శంకరయ్య ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాయలసీమ బలిజ మహా సంఘం అధ్యక్షులు తొండపునాటి శంకరయ్య మాట్లాడుతూ.. వంగవీటి మోహనరంగా తూర్పు విజయవాడకు 1980లో అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. ఈయన బలిజ వర్గానికి చేసిన సేవలను కొనియాడారు.రాయలసీమ బలిజ మహా సంఘం యువజన అధ్యక్షులు తొండపునాటి రమేష్ మాట్లాడుతూ..1948లో జన్మించి 1974 నాటికి కోస్తా ప్రాంతంలో ఒక ప్రజా యువ నాయకుడిగా ఎదిగారు. అతని జీవిత చరిత్రను తిరిగేస్తే ప్రజలకు ముఖ్యంగా బలహీన బడుగు వర్గాలకు ఎలా ఆదుకోవాలి వారి మనల్ని ఎలా పొందాలి అన్న విషయాన్ని స్పష్టంగా గోచరమవుతుంది. అతనిని ఆదర్శంగా తీసుకొని బలిజల ఇప్పటికీ ఆయను ఆచరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాయలసీమ బలిజ మహా సంఘం కార్యవర్గ సభ్యులు కోనేటి సాయి ప్రసాద్ ,పున్నం



విజయభాస్కర్ ,పామురాయ్ వెంకటేశ్వర్లు, చలపతి, జివి రమణ సురేష్, నాగేంద్ర ప్రసాద్, రవికుమార్ , రామకృష్ణ, శ్రీధర్, పద్మజ, పెద్దన్న, సాయి సందీప్, చంద్రశేఖర్, మధుసూదన్, రామాంజనేయులు, మనోహర్, వెంకటరమణ, బలిజ సోదర సోదరీమణులు సాహితి వాసంతి డిప్యూటీ మేయర్, రంగనాయకులు, నాగభూషణం ,వీరన్న, నాగరాజు, నాగేంద్ర, ధ్రువా, ప్రసాద్, రాజేష్, రవికుమార్, తలుపురు వెంకటేష్ , పాల్గొన్నారు.

# అవును.. నేను తాడిపత్రి అభివృద్ధి కోసం తపన పడే పిచ్చోడిని

## – పట్టణంలో సామాన్యుడు చేసిన వ్యాఖ్యలపై స్పందించిన జెసి

తాడిపత్రి మేజర్ న్యూస్:అవును నేను పిచ్చోడిని అంటూ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తాడిపత్రి పట్టణ ప్రజలను ఆశ్చర్యపరిచారు. ఈ మేరకు అయన గత వారంలో పట్టణంలోని పుట్లూరు రోడ్డు నందు ట్రాఫిక్ అంతరాయం దృష్టిలో ఉంచుకొని రోడ్డు విస్తీర్ణానికి ఆదేశించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనులను పరిశీలించుటకు ఆయన అక్కడికి చేరుకున్నారు. అక్కడే ఉన్న వెంకటేష్ అనే వ్యక్తి జేసి ఒక పిచ్చోడని, 73 ఏళ్ల వయసులో కుంటుకుంటూ తాడపత్రిలో తిరుగుతూ ఉన్నాడని అన్నాడు. ఇది గమనించిన జెసి అనుచరులు అతనిపై దాడి చేయడానికి ప్రయత్నం చేయడంతో గమనించిన జేసీ వదిలేయమని తెలిపారు. వెంకటేష్ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన జెసి ప్రభాకర్ రెడ్డి తన నివాసంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను పట్టణాభివృద్ధి కోసం పిచ్చోడిలానే తిరుగుతున్నానని అన్నారు. నేను



పడే కష్టాన్ని ఒక్క వెంకటేష్ మాత్రమే గుర్తించగలిగాడని అన్నారు. అయితే నేను అభివృద్ధి కోసం ఎంతటి కష్టమైనా భరిస్తానని, తాడిపత్రి ప్రజలకు తాను రుణపడి ఉంటానని తెలిపారు.